

నేటి దినపత్రిక

సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

బుధవారం 5-6-2024 పేజీలు 5

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


# విశాఖ పార్లమెంట్‌లో కూటమిదే ఆధిక్యత..!

**- ఎంపీ భరత్‌కు 5 లక్షలకు పైగా మెజార్టీ**
**- జనసేన, బీజేపీ, టీడీపీ అభ్యర్థులదే పై చేయి**



**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** విశాఖ పార్లమెంట్ పరిధిలో టీడీపీ బీజేపీ జనసేన కూటమి రికార్డు విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నియోజక వర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లోనూ కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. విశాఖ అర్బన్‌లో వైసీపీ మహా మహులను బరిలోకి దించినా కూటమి సునామీలో వారంతా కొట్టుకుపోయారు. ఏ ఒక్కరూ కనీసం గట్టి పోటీని కూడా ఇవ్వలేకపోయారు. మొదటి రౌండ్ నుంచీ ఆధిక్యతతో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. గెలిచిన వారంతా భారీ ఎత్తున ఓట్ల మెజార్టీతో విజయం సాధించడమంటే ఇది అసాధారణ మైన తీర్పుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నా రు. విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఎం. భరత్ 5 లక్షల ఓట్లకు పైగా భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఓట్ల సునామీ కూటమి అభ్య ర్థులకు ఎలా కలిసొచ్చిం దో ఊహించు కోవచ్చు. భీమిలి నుంచి గంటా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు నుంచి వెలగపూడి రామకృష్ణ బాబు, దక్షిణ నుంచి జనసేన అభ్యర్థి వంశీ కృష్ణ, ఉత్తర నుంచి బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు, పశ్చిమ నుంచి గణబాబు, గాజువాక నుంచి పల్లా శ్రీనివాస్, ఎస్ కోట నుంచి కోళ్ల లలిత కుమారి విజయం సాధించారు. ఒక్క వైసీపీ అభ్యర్థి కూడా కనీస పోటీ ఇవ్వకపోవడంతో కూటమి విజయం సునా యాసమైంది.

**రాష్ట్రంలో పల్లాదే ఆధిక్యత..!**

విశాఖ పార్లమెంట్ పరిధిలో గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై 94058 ఓట్ల ఆధిక్యత సాధించారు. రాష్ట్రంలోనే ఇంత భారీ మెజార్టీని ఏ అభ్యర్థి సాధించలేదు. దీంతో పల్లా శ్రీనివాస్ విజయంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

**గంటాకి కూడా భారీ మెజార్టీ...!**

భీమిలి నియోజక వర్గం నుంచి అనూహ్యంగా బరిలోకి దిగిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు దాదాపు 92 వేలకు పైగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పై దాదాపు 92 వేల మెజార్టీ సాధించడం పట్ల రాష్ట్రంలోనే ఇదే రెండో అత్యధిక మెజార్టీగా చెప్పుకుంటున్నారు.

**నాలుగో సారి వెలగపూడి...!**

వరుసగా నాలుగు సార్లు విజయం సాధించిన ఎమ్మెల్యేగా తూర్పు నియోజక వర్గం నుంచి వెలగపూడి రామకృష్ణ బాబు రికార్డులకెక్కారు. 2009 నుంచీ ఆయన వరుసగా టీడీపీ అభ్యర్థిగా విజయం సాధిస్తూనే ఉన్నారు. పార్టీకి విధేయతతో ఉండడంతో పాటు నియోజక వర్గంలో అందరితో కలసిమెలసి తిరగడం వల్ల ఆయనకు ప్రజలు ప్రతీ సారి బ్రహ్మరథం పడుతున్నారు. ప్రతీ సారి భారీ మెజార్టీతో గెలిచే వెలగపూడి ఈ సారి కూడా 65755 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలిచారు.

**రెండో సారి విష్ణు కుమార్ రాజు...!**

బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగి మిగతా 2లో

# ఉత్తరాంధ్ర ఊపేసింది



**-చిత్తుగా ఓటమిపాలైన మంత్రులు -మన్యం మినహా ఖాతా తెరవని వైసీపీ -34 సీట్లకు కేవలం రెండుతో సరిపెట్టుకున్న అధికార పార్టీ**
**- ఎన్టీఆర్ ప్రభంజనంలో కూడా ఇలాంటి ఫలితాలు చూడని టీడీపీ**

సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి

ఉత్తరాంధ్రాను టీడీపీ సునామీలా చుట్టేసింది. మంత్రులు మాజీ మంత్రులు, సిటింగ్ ఎమ్మెల్యేలు పత్తా లేకుండా పోయారు. ఆంధ్రప్రదేశ్‌లోనే సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, సీదిరి అప్పలరాజు, అవంతి శ్రీనివాస్, బూడి ముత్యాలనాయుడు, పీడిక రాజన్నదొర, పాముల పుష్పశ్రీ వాణి, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తదితర అధికార పార్టీ అభ్యర్థులు తమ ప్రత్యర్థుల చేతుల్లో ఘోర పరాజయం చవి చూశారు. ఉత్తరాంధ్రపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అధికార పార్టీ కేవలం రెండు సీట్లు మాత్రమే దక్కించుకుని చతికిల పడింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖను రాజధానిగా ప్రకటించి ఉత్తరాంధ్రలో మేజార్టీ సీట్లు సాధించాలన్న ఆలోచనలకు ఉత్తరాంధ్రా వాసులు గండికొట్టారు. కేవలం ఏజెన్సీ ప్రాంతాలైన పాడేరు, అరకు ఎమ్మెల్యే సీట్లతోపాటు అరకు పార్లమెంటు సీటు మాత్రమే వైసీపీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని పది, విజయనగరం జిల్లాలోని 9, ఉమ్మడి విశాఖ జిల్లాలోని 15 ఎమ్మెల్యే స్థానాలకు గాను కూటమి అభ్యర్థులు 32 సీట్లలో విజయం సాధించి సునామీ సృష్టించారు. ఒకటి రెండు స్థానాల్లో అభ్యర్థులు తమ సమీప అధికార పార్టీ అభ్యర్థులను 10 నుంచి 20 వేల ఓట్ల తేడాతో విజయం సాధించగా మిగిలిన అభ్యర్థులు 30 వేల నుంచి లక్ష ఓట్ల మెజార్టీతో కూటమి అభ్యర్థుల చేతుల్లో ఘోర పరాజయం చవి చూశారు. శ్రీకాకుళంలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు 55వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. విశాఖకు చెందిన మరో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ లక్ష ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. కౌంటింగ్ ప్రారంభం నుంచి చివరి రౌండ్ వరకూ వైసీపీ అభ్యర్థులు ఒక్క సారి కూడా ప్రత్యర్థులపై ఆధిక్యత కనబరచలేకపోయారు. చీపురుపల్లి బరిలో నిలిచిన మంత్రి బొత్స సత్యనారాయణ తన సమీప ప్రత్యర్థి కళా వెంకటరావుకు గట్టి పోటీ ఇవ్వగలిగారు. అయినప్పటికీ మిగతా 2లో

# ప్రశాంతంగా కౌంటింగ్!

## లెక్కింపు ప్రకియను పర్యవేక్షించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, జూన్ 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత మధ్య కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట, నెల్లిమర్ల నియోజకవర్గాలు, జెఎన్‌టియుజివిలో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నిర్వహించారు. విజయనగరం నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో, బొబ్బిలి ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో, చీపురుపల్లి లెక్కింపు 19 రౌండ్లలో, రాజాం ఓట్ల లెక్కింపు 21 రౌండ్లలో, నెల్లిమర్ల లెక్కింపు 18 రౌండ్లలో, ఎస్.కోట 20 రౌండ్లలో, గజపతినగరం ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో పూర్తి చేశారు. జిల్లాలోని విజయనగరం పార్లమెంటు స్థానంతో సహా, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. పార్లమెంటు స్థానంలో టిడిపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి టిడిపి అభ్యర్థులు విజయనగరంలో పూసపాటి అదితి గజపతిరాజు, బొబ్బిలిలో ఆర్‌విఎస్‌కెకె రంగారావు, ఎస్.కోటలో కోళ్ల లలితకుమారి, రాజాంలో కోండ్రు మురళీ మోహన్, గజపతినగరంలో కొండపల్లి శ్రీనివాసరావు, చీపురుపల్లిలో కిమిడి కళావెంకటరావు, జనసేన అభ్యర్థి నెల్లిమర్లలో లోకం నాగమాధవి విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థులకు నియోజకవర్గ ఆర్‌ఓలు ధృవీకరణ పత్రాలను అందజేశారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సుమారు 972 మంది సిబ్బంది మిగతా 2లో

# జనహృదయనేతకు జై కొట్టిన అనకాపల్లి



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 4, మేజర్‌న్యూస్:** జనహృదయనేతకు అనకాపల్లి అభివృద్ధి బాధ్యతను ఓటర్లు అప్పగించారు . తమ ఓట్లు వేసి ఘన విజయాన్ని అందించారు. జనసేన బిజెపి టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను భారీ విజయాన్ని కట్టబెట్టారు. భారీ మెజారిటీతో విజయ పదం వైపు దూసుకుపోతున్నారు. అనకాపల్లి అభివృద్ధికి అసలైన జన హృదయ నేత రామకృష్ణ అన్ని వర్గాలు అన్ని పార్టీలు సహకారంతో అనూహ్య విజయాన్ని సొంతం అందించారు. 1989లో అనకాపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసి తొమ్మిది ఓట్లతో అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించారు. తిరిగి 1991 లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో 11 వేల పైచిలుకు ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. తిరిగి 1996లో పోటీ చేసినప్పటికీ ఓటమి చెందారు. 1999లో అనకాపల్లి శాసనసభకు పోటీ చేశారు. అప్పుడు కూడా ఓటమికి అంగీకరించక తప్పలేదు. 2004లో శాసనసభకు పోటీ చేసిన కొణతాల కాంగ్రెస్ నుండి 17వేల ఓ ట్ల మెజారిటీతో మిగతా 2లో

## వెలగపూడి అంటే ఆ అభిమాకి

# అత్యంత ఖరీదైన అభిమానం!

**-రూ.10000 వైరల్ అవుతున్న కరెన్సీ దండ -ఆనందంతో ప్రత్యేకంగా రూ.100నోట్లతో దండ -మంత్రముగ్ధుడైన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు -ఎంవీపీకాలనీ ఎమ్మెల్యే నివాసంతో సత్కరించిన నాగరాజు -సంతోషం వ్యక్తం చేసే ఎమ్మెల్యే, నాయకులు, అభిమానులు**



2లో

# పవన్ త్యాగమే వైసీపీ విముక్తి

**-భవిష్యత్ తరాల కోసం పవన్ ముందుచూపు -21కి 21 స్థానాల్లో గెలుపు ఆనందంగా ఉంది -ఇంతటి విజయాన్నందించిన ప్రజలకు, జనసైనికులకు కృతజ్ఞతాభినందనలు**
**-జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్**

**శ్రీకాకుళం, జూన్ 4, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ త్యాగ ఫలితమే నేడు వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్‌ను సాధించుకోగలిగామని జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని దానేటి శ్రీధర్ హాస్పిట్‌లో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. భవిష్యత్ తరాల కోసం ముందుచూపుతో ఆలోచించి పవన్ కళ్యాణ్ తనను తాను తగ్గించుకొని ప్రజల ముందు నిల్చునున్నారని కొనియాడారు. సంక్షేమం ఒక్కటే పాలన కాదని, అభివృద్ధి చేయడం, నిరుద్యోగం, వలసలు తగ్గించడం వంటివి కూడా పాలనలోకి వస్తుందని డాక్టర్ శ్రీధర్ చెప్పారు. ప్రజలు పవన్‌కళ్యాణ్‌ను నమ్మి జనసేన పార్టీ నాయకులను 21కి 21 స్థానాల్లో గెలిపించారని, భారతదేశ చరిత్రలోనే ఇంతటి రికార్డు విజయం నమోదు చేసిన జనసేనాని పవన్‌కళ్యాణ్‌కు డాక్టర్ శ్రీధర్ అభినందనలు తెలిపారు. చెప్పారు. రానున్న భవిష్యత్ తరాలను పవన్ కళ్యాణ్ ఒక వరంలా మారతారని వివరించారు. కూటమి గెలిచిన వెంటనే తమ తొలి సంతకం మెగా డీఎస్సీపై చేస్తానని చెప్పారని, ఇది రాష్ట్రానికి శుభపరిణామని చెప్పారు. పవన్ కళ్యాణ్ చెప్పిన ఒకేఒక్క మాట రాష్ట్రంలో కూటమికి నాంది పలికిందని చెప్పారు. ఈసారి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనిచ్చే ప్రసక్తే లేదని చెప్పిన మాట అప్పటి వరకూ ఉన్న రాజకీయాలను మలుపు తిప్పిందని గుర్తు చేశారు. వైనాట్ 175 అంటూ వైఎస్సార్సీపీ వేసుకున్న లెక్కల్ని మిగతా 2లో



# 3 మాసాల్లో వైసీపీ క్లోజ్..!

**-అంతా జనసేనలో చేరతారు**
**-నన్ను చూసే ఓట్లేస్తారని జగన్ మూర్ఖత్వంతో పాలించారు**
**-దక్షిణ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం వంశీకృష్ణ**



2లో

# వైసీపీలో ఆ నలుగురు సీనియర్లు ఓడిపోయారు..!

**-వర్గ విభేదాలతో పార్టీ అతలా కుతలం -ఓటర్లు తీర్పుతో ఖంగుతిన్న అధి నాయకుడు**
**-పార్టీని ఆదుకోలేక పోయిన జూనియర్లు -నాయకుల తలేన్టేందుకు అదిష్టానం 'సిద్ధం'..!**



**మెరకముడిదాం, జూన్ 4, మేజర్‌న్యూస్:** గత నెల మే13 న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మెరకముడిదాం మండలం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలయింది.మండలం లో టిడిపి సుమారు 800 ఓట్లు మెజారిటీ సాదించి వైఎస్ఆర్ పార్టీని ఊహించని దెబ్బతీసింది. దీంతో వైఎస్ఆర్ కేడరు ఢీలా పడింది.మండలం లో నెంబర్ వన్ గా చెప్పుకొంటున్న చినబంటుపల్లి, గర్భాం, సోమాలింగా పురం, బైరీపురం పంచాయితీల్లో వైయస్సార్ నాయకులు ఎన్నికల ఫలితాలులో వెనుక బడిపో యారు. వారి మీద ప్రత్యర్థులు ఆధిక్యం సాధించారు. దీంతో అధికార వైసిపి వర్గ విభేదా లతో అతలా కుతలం అయింది. అది ,కారంను అడ్డం పెట్టుకొ ని మండ లాన్ని తమ గుప్పిట్లో ఉం చుకొని ఇన్నాళ్లు అసమ్మతి గ్రూపులతో అంటకాగి, సొంత పార్టీ వారిని విస్మ రించి, ప్రతిపక్షాన్ని ఇబ్బం దులుకు గురిచేసిన ఆ నలుగురి వైయస్ఆర్ నాయకులు కు ఈ ఎన్నికలలో గుణ పాఠం జరిగిందని సొంత పార్టీ వారే చెప్పుకోవడం విశేషం. వైఎస్ఆర్ పార్టీకి దిమ్మ తిరిగి బొమ్మ కని పించేలా ఓటర్లు షాక్ ఇచ్చారు. 2019 ఎన్నికల్లో ఏకపక్షంగా మండల ఓటర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి 8888 మెజార్టీ కట్ట బెట్టినా, ఈ సారి మాత్రం మెరకముడిదాం ఓటర్లు వైయస్సార్ పార్టీ మెజార్టీనీ తిరస్కరించారు. 2024 లో తెలుగు దేశం పార్టీకి సుమారు 800 ఓట్లు మెజారిటీ ఇచ్చారు. దీంతో మండల వైయస్సార్ పార్టీలో టెన్షన్ మొదలయింది. అప్పుడే లుక, లకలు మొదలయ్యాయి. అధి నాయకినికి సంజాయిషీ ఇచ్చుకొనుటకు దారులు వెతుకు తున్నట్లు సమాచారం. వైయస్సార్ పార్టీ ఆ నలుగురు సీనియర్లుకు మంత్రి బొత్స సత్యనారాయణ తలంటే అవకాశాలు లేకపోలేదు.దీంతో ఆ నలుగురూ, టెన్షన్ లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిస్తోంది. మంత్రి బొత్స మండలము లో ఆ నలుగురు నాయికులుకు చాలా మార్లు వార్నింగ్ ఇచ్చినా, వారు గ్రూపులను సరిదిద్దు కోలేక పోగా, గ్రూపులను మరింత ప్రోత్సహించారని ఆ పార్టీ వారే బహిరంగ విమర్శలు చేస్తున్నారు, ఈ పరిణామాలతో పార్టీ బాగా నష్ట పోయినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. అదిష్టానం ముందే మేల్కొని, ఆ లోటును జూనియర్ల తో భర్తీ చేద్దామనుకున్నారు. అయితే అదీ వర్కౌట్ కాలేదు. కాగా మంత్రి బొత్స సత్యనారాయణ పై కిమిడి. కళా వెంకట్రావు 11,527 మెజారిటి తో గెలవడంతో, ఇప్పుడు బొత్స ఓటమికి కారణాలు వెతకడం తప్ప చేసేది ఏమీ లేదని రాజాకీయ మిగతా 2లో

# కూటమి దెబ్బకి వైసీపీ అడ్రాస్ గల్లంతు

## అనకాపల్లి ఎంపీ అభ్యర్థితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా భారీ మెజార్టీతో గెలుపు

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో తమ సమీప వైసిపి అభ్యర్థులపై మెజారిటీ దిశగానే సాగింది .కేవలం ఈవీఎంల కౌంటింగ్ లోనే కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీ సొంతం చేసుకున్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో అనకాపల్లి పార్లమెంట్లో పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి నుండి సీఎం రమేష్ ,వైఎస్ఆర్సిపి పార్టీ నుండి రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పై మొదటి నుండి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి సీఎం రమేష్ భారీ మెజార్టీతో దూసుకుపోతున్నారు. అలాగే అనకాపల్లి జిల్లాలో గల ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా కుటమి అభ్యర్థులు భారీ మెజార్టీ దిశగా సాగుతున్నారు. అనకాపల్లి నుండి కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ తమ సమీప అభ్యర్థి మలసాల భరత్ కుమార్ పై ఆధిక్యంలో ఉన్నారు . కొణతాల గెలుపును అధికారి కంగా ప్రకటించారు. ఎలమంచిలికి సంబంధించి కూ టమి జనసేన అభ్యర్థి విజయ్ కుమార్ తన సమీప అభ్యర్థి వైఎస్ఆర్సిపి నుండి పోటీలో ఉన్న రమణమూర్తి రాజు పై గెలుపొందారు. పాయకరావుపేటకు సంబంధించి కూటమి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి మిగతా 2లో



# 3 మాసాల్లో వైసీపీ క్లోజ్..!

**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** వచ్చే మూడు నెలల్లో వైసీపీ క్లోజ్ అయిపోతుందని దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన వంశీ కృష్ణ యాదవ్ అన్నారు. వైసీపీ నేతలందరూ త్వరలోనే జనసేనలో జాయిన్ అవుతారని జోస్యం చెప్పారు. మంగళవారం ఆయన ఏయూ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ నన్ను చూసి ఓటు వేస్తారు అనే మూర్ఖత్వంతో జగన్ పాలన సాగిందన్నారు. ఎవరు ఎన్ని పెళ్లిళ్లు అని కాదు.. పాలన చేయాలి...నలుగురు రెడ్లును నీ వెనక పెట్టుకుని పాలన చేశారు... అది తప్పు అని ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రజలు కోరుకున్నారని, పవన్ కళ్యాణ్, చంద్ర బాబు, మోడీ కి ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. విశాఖలో అన్ని సీట్లు వైసీపీ కోల్పోతుందని ముందే చెప్పానని.

కొన్ని శక్తులు కామరాజు, కాట్రాజు , బట్ట రాజు కలిసి యూనివర్సిటీనీ...విశాఖ భూములని దోచేశారని పేర్కొన్నారు. ఎంవీవీ సత్య నారాయణ 70 వేలు ఓట్లు తేడాతో ఓడిపోతారని గతంలో చెప్పా...ఇప్పుడు అదే జరిగిందన్నారు. 21 కి 21 స్థానాలు ఇచ్చి మంచి మెజారిటీతో గెలిపించారని.... పవన్ కళ్యాణ్ పై ఏపీ ప్రజలు కి వున్న అభిమానం ఈ ఎన్నికల్లో రుజువు అయ్యిందన్నారు. ఇంత ఘన విజయాన్ని అందించిన దక్షిణ నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పెద్దలు శివప్రసాద్ రెడ్డి, సునీల్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఊపేసింది

(మొదటి పేజీ తరువాయి)

12వేల ఓట్ల తేడాతో ఓటమిచెందారు. అయితే ఆయన సతీమణి విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బొత్స ఝాన్సీ నాలుగు లక్షల ఓట్ల తేడాతో ఘోర పరాజయం మూట గట్టుకున్నారు. 1983లో టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు ఒక ప్రభంజనాన్ని సృష్టించిన విషయం విధితమే. ఆ సమయంలో కూడా ఉత్తరాంధ్రలో టీడీపీ ఇన్ని సీట్లు సాధించి లేక పోయిందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలోనే జనసేనకు ఉత్తరాంధ్రలో అత్యధిక సీట్లు సాధించింది. శ్రీకాకుళం జిల్లా పాలకొండ నుంచి నిమ్మక జయకృష్ణ, నెలిమర్ల నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, పెందుర్తి నుంచి పంచకర్ల రమేష్‌బాబు, యలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్, విశాఖ దక్షిణం నియోజకవర్గం నుంచి వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్‌లు తమ సమీప ప్రత్యర్థులపై 20 నుంచి 50వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం కొసమెరుపు. ఉత్తరాంధ్రకు ముఖ ద్వారం అయిన విశాఖలో మంగళవారం సాయంత్రం కూటమి అభ్యర్థులు విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశాఖ ఆర్‌కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

## వెలగపూడి అంటే ఆ అభిమాకి అత్యంత ఖరీదైన అభిమానం!

(మొదటి పేజీ తరువాయి)

**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే వెలగపూడి రామక్రిష్ణ బాబు అంటే కార్యకర్తకి ఎనలేని అభిమానం.. గత నాలుగేళ్లుగా ప్రతీసారి గెలిచిన తరువాత సరికొత్తగా తన అభిమానాన్ని చూపిస్తూ ఉంటాడు ఎంవీపి కాలనీకి చెందిన రేవూరి నాగరాజు. 2024 సార్వత్రిక ఎన్నికలలో తన అభిమాన ఎమ్మెల్యే 70877 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఆనందంతో ఏకంగా ఖరీదైన దండను చేయించాడు. దండ అంటే పూల దండ అనుకునేరు కాదు. అది కరెన్సీ నోట్ల దండ. రూ.10వేలతో రూ.100 నోట్లతో ఒక దండను తయారు చేయించి. ఆ దండపై వెలగపూడి ఫోటోలు కూడా పెట్టి ఎంతో చక్కగా తయారు చేయించిన దండను ఆయనకు అత్యంత ఆనందంతో వేశాడు. తన అనుభూతిని ఎమ్మెల్యేతో పంచుకున్నాడు. వీరాభిమాని, పార్టీ కార్యకర్త అయిన నాగరాజు కోరికను కాదలేక ఎమ్మెల్యే కూడా ఒప్పుకొని సత్కారం పొందారు. విశాఖ తూర్పులో ఓటమి ఎరుగని వెలగపూడి రామక్రిష్ణబాబుతో ఈ ప్రాంతీయులకు ఎనలేని అభిమానం వుంటుంది. అందులోనూ నాగరాజుకి మరీ ఎక్కువగా వుంటుంది. నియోజవకర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ఎమ్మెల్యే టక్కున హాజరై వారి సమస్యలను పరిష్కరిస్తారు. దానితో ఎమ్మెల్యే కోసం ఈ నియోజవకర్గ ప్రజలు ఏం చేయడానికైనా వెనుకడుగు వేయరు. అదేస్థాయిలో తమ అభిమాన ఎమ్మెల్యే మాకోసం వచ్చారంటూ అదేస్థాయిలో అభమానాన్ని చూపిస్తారు. ఎమ్మెల్యేకి వీరాభిమాని అయిన రేవూరి నాగరాజు వేసిన కరెన్సీ నోట్ల దండ ఫోటో ఇపుడు విశాఖనగరంలో వైరల్ అవుతుంది.

# జనహృదయనేతకు జై కొట్టిన అనకాపల్లి

(మొదటి పేజీ తరువాయి)

విజయం సాధించి వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. 2009లో ఓటమి చెందినప్పటికీ నిరుత్సాహపడకుండా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. 2014 2019 లో పోటీకి దూరంగా ఉన్నప్పటికీ 2024లో జనసేన పార్టీలో చేరి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగి తన రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించారు. అన్ని వర్గాలను కూడగట్టారు ఎన్నికలంటే ఎలా చేయాలో చేసి చూపించారు. మొదటినుంచి విజయం ఖాయమ ని తేలినప్పటికీ మెజారిటీ దాదాపు 30 వేల వరకు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. ఆ దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఉన్నతమైన కుటుం బంలో పుట్టిన ఆయన బెల్లం వ్యాపారిగా సాల్ట్ మర్చంట్ గాను కొద్ది రోజులు కాలం గడిపిన తర్వాత రాజకీయ రంగం వైపు ప్రవేశించారు. కొణతాలకు నలుగు రు కుమార్తెలు ఉన్నారు. సోదరుడు లక్ష్మీనారాయణ వర్తక సం ఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా రఘునాథ్ మహిళా కళాశాల కరస్పాం డెంట్ గా వ్యవహరి స్తున్నారు. నర్సింగ్ కాలేజీని నడుపుతున్నారు. ఇలా ప్రజల జీవి తాల తో మమేక మైన రామకృష్ణ కుటుంబం తిరిగి మళ్లీ తెరపైకి వచ్చింది ఈ నెల 9న జరిగే మం త్రి వర్గ ప్రమాణ స్వీకారంలో ఆయన కీలక బాధ్యతలు చేపట్టే అవ కా శం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ప్రీతిపాత్రమైన రామకృష్ణ చంద్రబాబుకు కూడా మంచి ఇష్టమైన వ్యక్తి కాబట్టి తప్ప కుండా మంత్రి పదవి రావచ్చు అని అంతా భావిస్తున్నారు. రామకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు నిర్వహించి అనకాపల్లి అభివృద్ధికి వేస్తారని ఆశిద్దాం.

# కూటమి దెబ్బకి వైసీపీ అడ్రాస్ గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

వంగలపూడి అనిత వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కంబాల జోగులపై భారీ మెజార్టీతో గెలుపొందారు .నర్సీపట్నం కు సంబంధించి కూటమి తెలుగుదేశం అభ్యర్థి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తన సమీప వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఉమా శంకర్ గణేష్ పై గెలుపొందారు.చోడవరం నియోజవర్గం కు సంబంధించి కూటమి తెలుగుదేశం అభ్యర్థి కేఎస్ఎన్ రాజు తన సమీప అభ్యర్థి వైఎస్ఆర్సిపి పార్టీ నుండి పోటీలో ఉన్న కరణం ధర్మశ్రీపై గెలుపొందారు.జిల్లాలోని మరో ప్రధాన నియోజకవర్గంగా మారిన మాడుగుల నియోజకవర్గంలో కూటమి తెలుగుదేశం అభ్యర్థి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తమ సమీప అభ్యర్థి వైఎస్ఆర్సిపి నుండి పోటీ చేస్తున్న ఈర్ల అనురాధ పై గెలుపొందారు. అనకాపల్లి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్లు జరుగుతుండగానే మరోవైపు ఈవీఎంలు కౌంటింగ్ ప్రారంభించడంతో రాత్రి 10 గంటల వరకు అనకాపల్లి, పాయకరావుపేట, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా కొణతాల రామకృష్ణ, వంగల పూడి అనిత, కె ఎస్ ఎన్ రాజు, బండారు సత్యనారాయణమూర్తి పేర్లను ఎమ్మెల్యేలుగా గెలుపొందారని అధికారులు అధికారికంగా ప్రకటించారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోనే గల పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కూటమి జనసేన పార్టీ తరపున పంచకర్ల రమేష్ బాబు తమ సమీప ప్రత్యర్థి అన్నేపురెడ్డి అదీప్ రాజు పై భారీ మెజారిటీతో గెలుపొందారు. మిగిలిన అభ్యర్థుల పేర్లను ఇంకా ఇక్కడ ప్రకటించాల్సి ఉంది .అనకాపల్లి జిల్లాలో పూర్తిగా ఎంపీ ఎమ్మెల్యే ల స్థానాల్ని కూడా భారీ మెజార్టీ చేరడంతో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో పార్టీల నాయకులు కార్యకర్తలు ,శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. అనకాపల్లి పార్లమెంట్ కు చెందిన పెందుర్తి నియోజకవర్గం అనకాపల్లి జిల్లాలో రెండు మండలాలు విశాఖపట్నం జిల్లాలో ఒక మండలం గా ఉన్న పెందుర్తి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు విశాఖపట్నంలో జరుగుతుండడంతో అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థికి అక్కడి ఓటర్లను కూడా ఓట్లను కూడా తీసుకుని అనకాపల్లిలో బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ గెలుపును అధికారికంగా ప్రకటించి ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని అనకాపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఎంపీ గా గెలుపొందిన సీఎం రమేష్ కు ఎన్నిక ధ్రువపత్రాన్ని అందజేశారు. అనకాపల్లి ఎమ్మెల్యే గెలుపొందిన కొణతాల రామకృష్ణకు అనకాపల్లి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.నర్సీపట్నం ఎమ్మెల్యేగా ఎంపికైన చింతకల అయ్యన్నపాత్రుడు కూడా నర్సీపట్నం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కౌంటింగ్ కేంద్రంలో ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కౌంటింగ్ కేంద్రంలో సుమారు రాత్రి 12 గంటల వరకు పూర్తిస్థాయిలో కౌంటింగ్ జరగవచ్చని ఇక్కడ అధికారులు తెలుపుతున్నారు.

## గాజువాకలో పల్లాకు భారీ మెజార్టీ

**- పోస్టల్ బ్యాలెట్ మినహా 1.12లక్షల ఓట్లతో ఆధిక్యం**

**- ఏపీలో లోకేష్ తర్వాత పల్లాదే అత్యధిక మెజార్టీ**

**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గంలో టీడీపీ తరపున పోటీకి దిగిన పల్లా శ్రీనివాసరావు భారీ ఆధిక్యంతో కొనసాగుతు న్నారు. సమీప వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై 1.12లక్షల పైగా ఓట్లతో దూసుకుపోతున్నారు. ఇం కా పోస్టల్ బ్యాలెట్లు కూడా లెక్కించాల్సి ఉంది. ఏపీలో లోకేష్‌బాబు తర్వాత అత్యధిక మెజార్టీ పల్లాదే నని విశ్లేషకులు చెబుతు న్నారు. ఏయూలో మంగళవారం కౌంటింగ్ ప్రారంభమైన నాటి పల్లా శ్రీనివాసరావు ఆధిక్యం కనబరుస్తూ వచ్చారు. రెండో రౌండ్ పూర్తయ్యేసరికే గుడివాడ అమర్‌నాథ్‌పై పల్లా 7500ఓట్ల ఆధిక్యం కనబర్చారు.

**ఇవీ కారణాలు**

గాజువాకలో తిప్పల నాగిరెడ్డి కుటుంబాన్ని కాదని తొలుత ఉరుకుటి చందుకు సీటివ్వడం, ఆ తర్వాత ఆయన్ను కాదని మళ్లీ అమర్‌ను అనకాపల్లి నుంచి గాజువాక తీసుకు రావడం వంటి అంశాలు అక్కడ వైసీపీ ఓటమికి కారణంగా చెప్పొచ్చు. చడం, రెండో విశాఖగా పేరొందిన గాజువాకలోనూ వైసీపీ నేతలు అర చకాలు సృష్టించడం వంటివి ఓటమికి కారణమయ్యాయని జనం చెబుతున్నారు.




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీగా ఎన్నికైన ధ్రువపత్రాన్ని అనకాపల్లి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి నుండి తీసుకుంటున్న కూటమి బిజెపి అభ్యర్థి సీఎం రమేష్.

## విల్లూరి కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 33 వ వార్డు పార్టీ కార్యాలయం నందు దుర్మార్గపాలన నుంచి రాష్ట్రం విముక్తి పొందిందని విశాఖపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్చార్జి, టిడిపి రాష్ట్ర బీసీ గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు తిరుమల దేవి చక్రవర్తి దంపతులు చెప్పారు.ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం,జనసేన,బీజేపీ కూటమి రికార్డు స్థాయిలో విజయం సాదించడంతో కార్యకర్తలు,నాయకులు అభిమానుల సమక్షంలోమంగళవారం విజయయోత్సవ కేకును కట్ చేసి ఆనందంతో నృత్యాలు చేసారు. అనంతరం విల్లూరి చక్రవర్తి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను సర్వనాశనం చేసి మంచి జరిగితేనే ఓటు వేయమని అడిగిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన రీతిలో బదులిచ్చారన్నారు. అన్నివర్గాల ప్రజలను రాక్షసంగా హింసించిన జగన్‌కు ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమన్నారు. విశాఖను రాజధానిగా ఉత్తరాంధ్ర ప్రజలెవ్వరూ సమ్మతించలేదని తేలిపోయిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన రాష్ట్రాన్ని చంద్రబాబు అపార అనుభవంతో అభివృద్ధిపథంలోకి తీసుకువెళతారన్నారు.చంద్రబాబు నేను అనే మాటకోసం రాష్ట్ర ప్రజలందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారన్నారు.ప్రజలు విజ్ఞులని, సరైన తీర్పు ఇచ్చి టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి విజయానికి సహకరించిన అందరికీ కృత్తతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జెస్ గంధా సత్య, బూత్ ప్రెసిడెంట్ సింగంపల్లి మాధవి,పొట్నూరు మీనాక్షి,ఎల్ కనకదుర్గ,డి శాంతి,జి అరుణ,ఎం రామలక్ష్మి,సిహెచ్ వెన్నెల,పి ఆదినారాయణ,జి భరత్ కుమార్, చల్లపల్లి శ్రీను, సూరిశెట్టి శంకర్రావు, కె.వి రమణ, కె.బి గౌరీ ప్రసాద్, గాంధీ, ఎల్లపు నాగేశ్వరరావు, కనకాల భాస్కర, నాని, దుర్గాప్రసాద్, హర్ష, భారతి, ఆర్ అరుణ,ఎన్ నాగమణి, శ్రావణి, నరసమ్మ, ఎన్ సాయి, మానస, గౌరీ, ఎక్కువమంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్ గెలుపుతో మిన్నంటిన సంబరాలు

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పార్లమెంట్ కూటమి బిజెపి అభ్యర్థి సిఎం రమేష్ మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడంతో అనకాపల్లి మెయిన్ రోడ్డులోగల పార్టీ కార్యాలయాలయంలో విజయోత్సవ సంబరాలు మిన్నంటాయి. బిజెపి నాయకులు, కార్యకర్తలే కాకుండా,కూటమి పార్టీలైన టిడిపి,జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు కూడా అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. సిఎం రమేష్ ను పూలమలలతో ముంచెత్తి అభినందించారు. ఈ సందర్భంగా విజయోత్సవ కేక్ ను కట్ చేసి, సీఎం రమేష్ నాయకులు, కర్తల తో తన ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయం కోసం అహోరాత్రులూ శ్రమించిన బిజెపి, టిడిపి,జనసేన నాయకు లకు, కార్యకర్తలకు ,ఆదరించి విజయాన్ని అంధించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో గల 7 శాసనసభ నియో జకవర్గాలలో విజయాన్ని సాధించిన కూటమి అభ్యర్థులకు కూడా ఆయన అభినం



దనలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్ ఎల్ సి ,రాష్ట్ర బిజ ెపి ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తాతయ్యబాబు, సురేం ద్రమోహన్, వెన్నాశ్రీరామమూర్తి, శ్రీనివాసుబాబు, బాలాజీ పాల్గొన్నారు.

## వైసీపీలో ఆ నలుగురు
# సీనియర్లు ఓడిపోయారు..!

(మొదటి పేజీ తరువాయి)

విశ్లేషకులు భావిస్తున్నారు. కర్ణుడు చావుకు సవాలక్ష కారణాలు చెప్పినట్లు మంత్రి బొత్స వద్ద సమాధానం ఇచ్చుకొనేందుకు మండల కేడరు సర్వం "సిద్ధం"అవుతున్నారని వైయస్సార్ పార్టీ నాయకుడు ఒకరు మేజరు న్యూస్ కు తెలిపారు.

# పవన్ త్యాగమే వైసీపీ విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

తారుమారు చేసి రాష్ట్రంలో అధికార మార్పిడికి బాటలు వేసిందని పేర్కొన్నారు. కూటమి రానున్న ఐదేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తుందని చెప్పారు. ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు, జనసేన నాయకులకు, కార్యకర్తలకు దానేటి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన కొణతాల రామకృష్ణకు ఎన్నికైన ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న అనకాపల్లి రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ జాహ్నవి. చిత్రంలో కొణతాల తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరా మస్తాన్ సర్వేలు అవాస్తవం




**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఘనవిజయంకు సహకరించిన నిరుద్యోగులు ఆనందంతో ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయమంత కుమార్ సీఎం రమేష్ గారి చెయ్యెత్తి శు భాకాంక్షలు మద్దిలపాలెం వద్ద తెలియజేశారు.ఆరా మస్తాన్ సర్వేలు పూర్తిగా అవాస్తవం అని తేలిపోయింది, ఈ ఫలితాలు నిరుద్యోగుల, విద్యార్థుల, ప్రైవేట్ స్కూల్ తల్లితండ్రుల, అంగన్వాడి మహిళల విజయము కింద భావిస్తున్నామని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత కుమార్ మీడియా సమక్షంలో అన్నారు. ప్రత్యక్షంగా ఎన్నికలలో నిరుద్యోగులు పోటీ చేయలేని అప్పటికి, పరోక్షంగా పూర్తిస్థాయి మద్దతు కూటమికి అందించి , ప్రతి ఒక్కరం పదిమంది ఓటర్లను కూటమికి ఓటేయించామని గర్వంగా చెప్పారు.అన్ని నియోజకవర్గాల్లో తమ వంతు సాయం ఏపీ నిరుద్యోగులు, విద్యార్థులు ప్రైవేట్ స్కూల్ తల్లితండ్రులు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపిన హేమంత్.

## అవినీతి అధికారులకు లుకవుట్ నోటీసులివ్వా
### విశాఖలో సీఎం రమేష్ డిమాండ్



**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** కూటమి విజయం తో రాష్ట్రం వదిలి పారిపోతున్న అవినీతి అధికారులు, నేతలకు లుకవుట్ నోటీసులు జారీ చేయాలని అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విశాఖలో మాట్లాడుతూ ఏపీలో కూటమి సునామీలో అధికార వైసీపీ కొట్టుకుపోయిందన్నారు. వైసీపీ నేతల అరాచకాలు, అక్రమాలకు చంద్రబాబు చెక్ పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి దిమ్మతిరిగే షాక్ తగిలింది. కనీసం ప్రతిపక్ష హోదా దక్కే అవకాశం కూడా లేకపోతోందని కూటమి నేతలు ఎద్దేవా చేస్తున్నారు.

# ప్రశాంతంగా కౌంటింగ్!

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ముందుగా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభమయ్యింది. 8.30 గంటలకు ఈవిఎం ఓట్ల లెక్కింపు మొదలు పెట్టారు. సిసి కెమేరాలు, వీడియో రికార్డింగ్ చేస్తుండగా, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూములను తెరిచి, ఇవిఎంలను తరలించారు. రౌండ్ల వారీగా ఫలితాలను వెంటవెంటనే వెల్లడించారు. జిల్లా కలెక్టర్, విజయనగరం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి ఎంపి స్థానంలోని ఓట్ల లెక్కింపు స్వయంగా పర్యవేక్షించారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ ఆర్‌ఓ, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, గజపతినగరం ఆర్‌ఓ ఎంవి సూర్యకళ, రాజాం ఆర్‌ఓలో జోసెఫ్, నెల్లిమర్ల ఆర్‌ఓ నూకరాజు, బొబ్బిలి ఆర్‌ఓ ఎ.సాయిశ్రీ, చీపురుపల్లి ఆర్‌ఓ బి.శాంతి, ఎస్.కోట ఆర్‌ఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సజావుగా పూర్తయ్యింది. జిల్లా కౌంటింగ్ పరిశీలకులు కౌంటింగ్ కేంద్రాల్లో ఉండి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. జిల్లా ఎస్‌పి దీపిక బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది.

## విశాఖ పార్లమెంట్‌లో కూటమిదే ఆధిక్యత..!

(మొదటి పేజీ తరువాయి)

రెండో సారి విజయం సాధించడంలో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. బీజేపీ తరపున రెండో సారి విజయం సాధించడమంటే సాధారణ విషయం కాదు. కానీ విష్ణుకుమార్ రాజు కూటమి సహకారంతో 46104 ఓట్ల భారీ తేడాతో విజయం సాధించారు.

**దక్షిణంలో వంశీ ..!**

విశాఖ దక్షిణ నియోజక వర్గంలో ఆఖరి నిమిషంలో పోటీకి దిగి చిరస్మరణీయ విజయాన్ని జనసేన అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ అందుకున్నారు. ఈ నియోజక వర్గం నుంచి 64594 మెజార్టీతో విజయం సాధించారు.

## జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం

**-భారీ మెజారిటితో ఎం.పి.అభ్యర్థి అప్పల నాయుడు విజయం**

**-సంబరాల్లో మునిగి తెలుతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు**

**విజయనగరం బ్యూరో, జూన్ 4, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లాలో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించారు. విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గం ఉండగా తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. విజయనగరం పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ పోటీ చేసిన కలిశెట్టి అప్పల నాయుడు వైసీపీ అభ్యర్థి బెల్లాన చంద్ర శేఖర్ పై 2,38,216 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం సాధించారు.విజయనగరం జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ స్థానాన్ని కూడా కూటమి చేసుకున్నారు.శృంగవరపుకోట నుంచి తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కోళ్ల లలిత కుమారి వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు పై 37038 ఓట్ల భారీ తేడాతో విజయం సాధించారు.నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థి గా పోటీ చేసిన గెలుపు లోకం నాగ మాధవి వైసీపీ అభ్యర్థి బడ్డు కొండ అప్పల నాయుడు పై 38,801 ఓట్ల భారీ విజయం సాధించారు. విజయనగరం నియోజకవర్గం నుంచి తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పూసపాటి అదితి గజపతి రాజు ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కొలగట్ల వీరభద్ర స్వామి పై57729ఓట్ల భారీ మెజారిటితో గెలుపొందారు.చీపురుపల్లి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కళా వెంకట రావు వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ పై11,636ఓట్ల తేడా తో విజయం సాధించారు. గజపతినగరం నియోజకవర్గం నుంచి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన కొండపల్లి శ్రీనివాస్ బొత్స అప్పల నరసయ్య పై 24302 ఓట్ల భారీ మెజారిటి విజయం సాధించారు. బొబ్బిలి నియోజకవర్గం నుంచి తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన బేబీ నాయన వైసీపీ అభ్యర్థిగా పోటీ సంబంగి వెంకట చిన అప్పల నాయుడు పై43,845 ఓట్ల భారీ మెజారిటి తో విజయం సాధించారు. రాజాం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గా పోటీ చేసిన కొండ్రు మురళి మోహన్ వైసీపీ అభ్యర్థి తలే రాజేష్ పై18,520 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొదటి సారి పోటీ చేసి గెలుపొందిన (గజపతినగరం,బొబ్బిలి )ఇద్దరు వ్యక్తులు గెలుపొందారు.

# నా ఓట్లపై కోర్టుకెళతా..!
### ప్రజా శాంతి పార్టీ అధినేత కేఏ పాల్




**విశాఖపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** తనకు వచ్చిన ఓట్లు పరిశీలిస్తే ఈవీఎం మెషీన్లలో టాంపరింగ్ జరిగిందన్న అనుమానం కలుగుతోందని ప్రజా శాంతి పార్టీ అధినేత కేఏ పాల్ అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాకు వచ్చిన ఓట్ల విషయంలో అన్యాయం జరిగినట్టు తెలుస్తోందన్నారు. నాకు వేసిన ఓట్లు ఏమయ్యాయో అర్థం కావడం లేదని చెప్పారు. తన తండ్రితో పాటు 22 మంది కుటుంబ సభ్యులు ఓటేస్తే తనకు కేవలం 4 ఓట్లే పడ్డాయని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సీసీటీవీలను ఏర్పాటు చేయలేదని, తనకు వచ్చే 5లక్షల ఓట్లు ఏమయ్యాయని, తన కుటుంబ సభ్యుల ఓట్లు ఎక్కడికెళ్లాయని ప్రశ్నించారు. ఈ దరిద్రపు ఎన్నికలు అక్కర్లేదని, తనకు 8 చోట్ల సున్నా ఓట్లు పడ్డాయని చెప్పారు. దీనిపై కోర్టుకెళతానంటూ ఆయన గోడు వెళ్లబోసుకున్నారు.

## గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం మిషన్ కట్ చేసి నగదు చోరీ

**పరవాడ, జూన్ 4, మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్ కు కోతపేట దూరం లో ప్రధాన రహద రికి అనుకుని ఉన్న స్టేట్ బ్యాం క్ ఆఫ్ ఇండి యా ఏటీఎం లో దొంగలు పడ్డారు సోమవారం అర్ధరాత్రి తర్వాత ప్రధాన రహదారి గాజువాక ఎల మంచిలి ప్రధాన రహదా రిలో గల దేశపాత్రుని పాలెంలో గల ఎస్బిఐ ఎటిఎం లో దొంగలు తరబడి గ్యాస్ కట్టర్ తో ఏటీఎం మిషన్ కట్ చేసి అందులో ఉన్న 15 లక్షల 77,300 నగదు దొంగలిం చారని తరువాత



ఏటీఎం మెషిన్ ఏటీఎం కేంద్రంలో ఉన్న ఎసిని కాల్చివేశారని ఏటీఎం నిర్వహణ సంస్థ హిటాచి ప్రతినిధులు స్థానిక పోలీసులకు మంగళవారం ఉదయం ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన సీఐ బాల సూర్య రావు కాలిపోయిన ఏటీఎం ను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## కూటమి సునామీలో పాతపట్నం
# వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి గల్లంతు
### పాతపట్నం నియోజకవర్గం ఎన్నికైన వన్ టైమ్ ఎమ్మెల్యేల జాబితాలో చేరిన రెడ్డి శాంతి



**కొత్తూరు, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర శాసన సభ కు జరిగిన ఎన్నికల ఫలితాల వెల్లడిలో కూటమి సృష్టించి సునామీ లో పాతపట్నం వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరాజయం పాలైయ్యారు. రెడ్డి శాంతి పై దేశం అభ్యర్థి సామాజిక వేత్త మామిడి గోవిందరావు 27 వేలు ఓట్లు మెజార్టీ తో అఖండ విజయం సాధించారు. పాతపట్నం నియోజకవర్గం ఆవిర్భావం నుండి ఇంత మెజార్టీ రావడం ఇదే ప్రథమం.లెక్కింపు ప్రారంభం ంండి 24 రౌండ్లు లలో ఒక్కరౌండ్‌లో కూడా వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతికి మెజార్టీ రాకపోవడం గమనార్హం. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రాబల్యం కలిగిన కలమట కుటుంబీకులపై పాతపట్నం తెలుగు దేశం టిక్కెట్ సాధించడం మొదటి విజయమైతే ఎన్నికల ఫలితాల్లో 27 వేల ఓట్లు పైచిలుక సాధించి అఖండ విజయం పొందారు. ఈ నియోజకవర్గం నుండి 1996 లో జరిగిన ఉప ఎన్నికల్లో యన్ టి ఆర్ తెలుగుదేశం తరపున పోటీ చేసిన నందమూరి లక్ష్మీ పార్వతి 14,000 వేల మెజార్టీ సాధించగా 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా శత్రుచర్ల విజయరామరాజు పోటీ చేసి 20790 ఓట్లు మెజార్టీ తో గెలుపొందారు. 2019 ఎన్నికలలో పోటీ చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి 15,700 ఓట్లు మెజార్టీతో తెలుగుదేశం దేశం అభ్యర్థి కలమట వెంకటరమణ పై విజయం సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి పై దేశం అభ్యర్థిగా పోటీ చేసిన మామిడి గోవిందరావు 27 వేల పై చిలుక ఓట్లు సాధించి పాతపట్నం నియోజకవర్గం చరిత్ర లో అత్యధిక మెజార్టీ తో రికార్డు నెలకొల్పారు.

## టీడీపీ ఘన విజయంతో
# పాలవలస పార్వతి 101 కొబ్బరికాయలతో అభిషేకం

**బాడంగి, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోకసభ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో కూటమి తరపున బేబీ నాయన సుమారుగా 40000 అత్యధిక మెజారిటీ తో విజయం సాధించి నందుకు నారా చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీ జాతీయ నాయకు లు 4వ సారి టీడీపీ ముఖ్యమంత్రిగా పిఠాన్ని అధిరోహిస్తున్నందుకు లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి ఎరుకల పాకలు గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి వారికి మంగళవారం 101 కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఐదేళ్లు వైసిపి నాయకులు వ్యక్తిగతంగా మమ్మల్ని,మా గ్రామ ప్రజలను ఎన్నో ఇబ్బందులు పెట్టారని 120 కుటుంబాల జీవనోపాధి మీద కక్ష కట్టి మా గ్రామం ప్రజలందరిని అనేక రకాలుగా మానసికంగా ఇబ్బందులు పెట్టారని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు.ఇప్పుడు మనందరి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినందుకు మా కష్టాలు తొలగిపోయాయి అని ఆనందం వ్యక్తం చేశారు గ్రామంలో టిడిపి పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో టిడిపి పార్టీ గెలుపు సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి సంబరాలు నిర్వహించారు



## ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు
## ప్రముఖ నాడి జ్యోతిష్యులు మురపాక



**పార్వతీపురం రూరల్, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి ఈనెల తొమ్మిదో తేదీన ఉదయం 11 గంటల 52 నిమిషాలకు ముహూర్తం ఖరారు అయిందని పట్టణానికి చెందిన ప్రముఖ నాడీ జ్యోతిష్యులు శ్రీ విద్య సర్వమంగళ దేవి పీఠం వ్యవస్థాపకులు మురుపాక కాళిదాసు యాజి తెలిపారు. ఇందుకు సంబంధించి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయమైన మంగళగిరిలో పార్టీ పెద్దలు టీడీ జనార్ధన్ తో చర్చించినట్లు ఆయన వివరించారు. బాబు ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం మంగళగిరిలో జరుగుతుందని 9వ తేదీ అన్ని విధాలుగా అనుకూలంగా ఉండడంతో ఉదయం 11 గంటల 52 నిమిషాలకు ఆయన ప్రమాణ స్వీకారం జరుగుతుందని అందుకు సంబంధించి ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేయడానికి స్వామి ముహూర్తం పెట్టారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పట్టణంలోని గల పీఠంలో కాళిదాసు శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నాడీ జ్యోతిష్య ప్రకారం అన్ని అనుకూలంగా ఉన్నాయని అలాగే నాలుగోసారిగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఇదివరకే చెప్పామని గుర్తు చేశారు.

# రెవెన్యూ మంత్రిని ఓడించిన సర్పంచ్




**శ్రీకాకుళం, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర చరిత్రలో ఒక అద్వితీయ మైన సంఘటన, ఒక గ్రామ సర్పంచ్ గా పనిచేసిన ప్రస్తుత రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును, ప్రస్తుతం సర్పంచ్ గా పని చేస్తున్న శ్రీకాకుళం కూటమి అభ్యర్థి గొండు శంకర్ అనూహ్యంగా ఓడించారు. అది కనీవినీ ఎరుగని అత్యధిక మెజారిటీతో ఓడించి తన సత్తాచాటారు. ఇది ప్రజా విజయమని శ్రీకాకుళం శాసనసభ్యులుగా ఎన్నికైన శంకర పేర్కొన్నారు. ఈ తీర్పు అహంకారానికి, అరాచకానికి తగిన శాస్తి శంకర్ ఒంటరి కాదని నిరూపించిన తీర్పు రికార్డు అధిపత్యాన్ని కట్టబెట్టిన ఓటర్ల ఋణం తీర్చుకుంటా ఎమ్మెల్యే గొండు శంకర్ శ్రీకాకుళం నియోజకవర్గ చరిత్రలో లేనివిధంగా, మరెవరు అందుకోని అత్యంత భారీ మెజారిటీతో తనను గెలిపించిన ఓటర్ల ఋణం తీర్చుకోలేనిదని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయం సాధించిన గొండు శంకర్ పేర్కొన్నారు. 52,426 ఓట్లతో విజయం సాధించిన అయన ఓటర్లు, కూటమి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ నేత, మంత్రి ధర్మాన పై సామాన్యుడిని గెలిపించి అసమాన్యుడిగా నిలిపి మేమంతా శంకర్ వెంట ఉన్నామని నిరూపించారాని అయన పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానీయనని స్పష్టం చేసారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలసి చంద్రబాబు నాయుడు, మోదీ,పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానన్నారు. తన అఖండ విజయానికి కారణమైన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వకంగా శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎచ్చెర్లలో వికసించిన కమలం
### భారీ మెజార్టీతో హ్యాట్రిక్ సృష్టించిన ఎన్ ఈ ఆర్



**రణస్థలం, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ కూటమి అభ్యర్థిగా నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) కి ఎచ్చెర్ల అసెంబ్లీ టికెట్ ఖరాట్ చేశారు. ఈ నియోజకవర్గంలో ఎన్‌ఈఆర్ కి సామాజిక వర్గం లేకపోయినప్పటికీ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవ పరమావధిగా పనిచేస్తూ ప్రజల గుండెల్లో అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఈరోజు ఆ ప్రజాభిమానమే భారీ గెలుపుకు కారణమయ్యారు. ఈ నియోజక వర్గంలో బిసి కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నప్పటికీ కులాలకు మతాలకు అతీతంగా ప్రజలు ఎన్ ఈ ఆర్మీ ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించే ఘనత ఎన్ఆర్ కి దక్కింది. ప్రత్యర్థి వైసిపి పార్టీ అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్ పై 30000 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. ఎన్ ఈ ఆర్ గెలుపుతో కూటమిలో పండగ వాతావరణం నెలకొంది. ఎన్ఏర్ క్యాంపు కార్యాలయానికి బిజెపి తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకొని సంబరాల్లో మునిగిపోయారు. బొంటుపల్లి పంచాయతీని రాష్ట్రంలో మొత్తం పంచాయతీగా నిలబెట్టిన ఎన్ఆర్ రాష్ట్రంలో ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని ఉత్తమ నియోజకవర్గంగా నిలబెడతారని అందరి నమ్మకం. విజయం సాధించిన ఎన్వీఆర్ కు నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి కూటమి నాయకులు అభిమానులు పూలదండలతో బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## అందరివాడుగా పేరు పొందిన
# కలిశెట్టికి భారీ మెజార్టీ
### విజయనగరం ఎంపీగా కలిసేట్టి విజయ బేరి



**రణస్థలం, జూన్ 4, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసి ప్రత్యర్థి ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ పై రెండు లక్షల 50 వేలు మెజార్టీతో గెలుపొందారు. ఈ గెలుపు వెనకాతల అప్పలనాయుడు గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా ఉండి ప్రజా సేవ చేయటమే ఈ గెలుపుకు పెద్ద కారణమని ప్రజలు చెప్పుకుంటున్నారు. కలిశెట్టికి పార్లమెంటు నియోజకవర్గంలో అందరు వాడిగా పేరు ఉందని చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కులమత తారతమ్యం లేకుండా అందరితో కలిసి మెలిసిగా ఉండి చేదోడుగా వాదోడుగ ఉండడమే అతని నైజముని అదే ఈరోజు ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించ దానికి కారణమైందని చెప్పుకుంటున్నారు. ప్రజలకు సేవ చేయటంలో ముందే అప్పలనాయుడు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. కలిశెట్టి గెలుపు పై విజయ నగరం పార్లమెంట్ ల ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో కూటమి గెలుపుతో దేశం నాయకులు హర్షం
### సంక్షేమపాలనకు శ్రీకారం

**వంగర, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రం టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి భారీ మెజార్టీ తో గెలుపు పై తెలు గుదేశం, జనసేన బీజేపీ నాయకులు హర్షంవ్యక్తం చేశారు.కూటమి కి రాష్ట్ర ప్రజలు ఏక పక్షంగా అధికారం కట్ట బెట్టా రన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రావటంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.ఈనెలలో ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్ట నున్న చంద్రబాబు నాయుడు తో రాష్ట్రంలో ప్రజాసంక్షేమపాలన వచ్చిందని సర్వత్రా కూట మి కార్యకర్తలు ఆనందాలులో తేలియాడుతున్నారు. చంద్ర బాబు నాయుడు,కూటమి ప్రభుత్వం తో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుందని రాజాం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంటపద్మ,మాజీ ఏ ఎం సీ ఛైర్మెన్ పై లవెంకట రమణ అన్నారు.రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తదుపరి ప్రజా సంక్షేమం నకు శ్రీకాకరం చుట్ట నున్నారన్నారు. మంగళ వారం నాడు సాయం కాలం వారు మాట్లాడారు. ఈనెలలోప్రభుత్వం అధికారం చేపట్ట నుందని,చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నుండియు సంక్షేమ పాలన మొదలు కానుందని, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి,ఆచరించి చూపిస్తారని వారు వివరించారు.సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనాసంస్కరణలకు కూడా బాటలు వేస్తారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ప్రభుత్వం వచ్చిందన్నారు. అన్నివర్గాల ప్రజల ఆత్మబంధువుఅవ్వనున్నారని,పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన అదేనన్నారు.ప్రతి అడుగూ ప్రజల కోసం వేస్తారన్నారు.క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే



మానాయకుని ప్రధాన ధ్యే యమన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అని త్రికరణ శుద్ధిగా నమ్మిన అన్నఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని నాడు 1983 లో స్థాపించారని వివరించారు.మా పార్టీ వల్ల పేద,బడుగు,బలహీన అన్ని వర్గాలకు న్యాయంజరుగుతుందన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమే అధికారంలోకి వస్తుందని ముం దుగా ఊహించిదేనని ఆమెఅన్నారు.చీపురుపల్లిలో తెలుగు దేశం కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు గెలుపొందటం,రాజాం నియోజక కూటమి అభ్యర్థి కోండ్రు గెలుపు పై దేశం, కూటమి నాయకులు ఏ ఎం సీ మాజీ చైర్మన్ పైల వెంకటరమణ, దేశం బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ తదితరులు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు.

## టిడిపి వర్గీయల ఆనందానికి అంతులేదు

**రావికమతం, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఐదేళ్ల తర్వాత భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో టిడిపి వర్గీయులఆనందానికి అవధులు లేవు. రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గాను నియోజకవర్గం లో కె ఎస్ ఎన్ రాజు ఎమ్మెల్యే గాను అధికార పగ్గాలు చేపడుతుండడంతో టిడిపి వర్గీయులకు మంగళవారం పెద్ద పండగ భావిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ మరుక్షణం నుంచి కేఎస్ ఎన్ రాజును గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. దీనికి ఫలితం జూన్ 4 మంగళవారం ప్రత్యక్షంగా కనిపించడంతో సొంత ఇంట్లో వేడుకగా ఆనందంతో ఉబ్బి తబ్బిబవుతున్నారు. తమ నాయకుడు రాజుకు ఇదొక మంత్రి పదవి అలంకరించాలని దేవుళ్లకు ప్రార్థనలు జరుపుతున్నారు.

## ప్రజా వేదికను కూల్చిన జగన్‌కు
# ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు
### జనసేన సమన్వయకర్త పి వి ఎస్ ఎన్ రాజు



**రావికమతం, జూన్ 4, మేజ ర్‌న్యూస్:** అధికార గర్వంతో ప్ర జా వేదికను కూల్చిన జగన్మో హ న్ రెడ్డికి ప్రజలు తగిన గుణ పా ఠం చెప్పారని చోడవరం జనసేన సమన్వయకర్త పి వి ఎస్ ఎన్ రాజు అభిప్రాయ పడ్డారు. మంగళవారం ఆయన సూర్య విలేకరితో మాట్లాడుతూ జగన్మో హన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నియం తలా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, ఉపాధి రంగాల ను విస్మరిం చి బటన్ నొక్కడానికి పరిమితమైన జగన్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి కి అనర్హుడ ని నమ్మి కూటమి పార్టీలకు అఖండ విజయం ఇచ్చారన్నారు. పవన్ కళ్యాణ్ భాగ స్వామ్యంతో అధికారం చేపట్టే చంద్రబాబు నాయుడు ఉపాధి, అభివృ ద్ధి, సంక్షేమ రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారీ మెజారిటీతో గెలుపొందిన టీడీపీ అభ్యర్థిని
# కోళ్లకు ఘనస్వాగతం పలికిన టీడీపీ నాయకులు కార్యకర్తలు



**లక్కవరపుకోట, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గ టీడీపీ జనసేన వుమ్మడి పార్టీ అబ్యర్ధిని టీడీపీ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కోళ్ల లలిత కుమారి వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు పై 37038 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు దీనితో టీడీపీ జనసేన నాయకులూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు ఎన్నో ఒడి దిడుకులు ఎదుర్కొని చివరి నిమిషం వరకు టికెట్ కోసం పోరాడి టికెట్ వచ్చాక కేడర్ ని తన దారిలోకి తెచ్చుకోవడం కోసం అలాగే ప్రజల మద్దతు పొందదానికి ఎంతో కృషి చేసి చివరకు విజయాన్ని అధిక మెజారిటీ తో అందుకోవడం తో లలిత కుమారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది గెలుపును అందుకుని విజయనగరం నుంచి ఎల్ కోట వచ్చిన ఆమెకు దారి పొడుగునా నీరాజనాలతో నాయకులూ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు .ఈ సందర్బంగా తనను ఎంపీ గా శ్రీభరత్ ను గెలిపించేందుకు కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు ( అలాగే రి అధిక మెజారిటీ తో ంగెలిపించిన గెలిపించి ఓటర్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే వెంట టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ జనసేన టీడీపీ నాయకులూ వున్నారు.

## పలాస ఉమ్మడి కూటమి అభ్యర్థి
# గౌతు శిరీష ఘనవిజయం



**పలాస/మందస, జూన్ 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గౌతు శిరీష పత్రిక సమావేశం మాట్లాడుతూ వైసిపి రాష్ట్రంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది అన్నారు. 40350 వేల పై చిలుకు మెజార్టీ తో గెలిపించిన పలాస నియోజవర్గం ప్రజల రుణం తీర్చుకుంటాను అన్నారు. నవరత్నాల ముఖ్యమంత్రి కి నవరత్న సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజలకు మాటిచ్చినట్టు నియోజకవర్గాన్ని దేశంలోనే అత్యున్నతనపలాస నియోజకవర్గంగా తీర్చి దిద్దుతాం. గెలుపు కోసం పనిచేసిన తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

## ఐదేళ్లలో సొంత పార్టీ కేడర్‌ను
# పెంచుకోకపోవడంతో ఓటమి

**రావికమతం, జూన్ 4, మేజర్‌న్యూస్:** పదవి కాలంలో సొంత పార్టీ క్యాడర్ ను పెంచుకోకపోవడం వలన ఓటమి చవిచూసామని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పలువురు సర్పంచులు, కార్యకర్తలు సూర్య విలేఖ రితో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మంజూరు లో సర్పంచులకు ఎంపిటిసి లకు వార్డు మెంబర్లకు నామినేటెడ్ పదవులు పొందిన వారికి ఏటువంటి ప్రమేయం లేదని వాపోయారు. ఈ కారణంగా తమ వెంట నడిచే అభిమానులు కరువయ్యారని, తమకంటూ ఒక వర్గం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హులందరికీ మంజూరు అయినప్పటికీ ఓట్లు మాత్రం సొంత పార్టీ వారికే వేసుకోవడం వలన అపజయం పాలయ్యామని విచారం చేశారు. ఐదేళ్ల కాలంలో ప్రతి ఒక్క ఇంటికి లబ్ధి చేకూర్చినప్పటికీ ప్రజలు తమ పార్టీని, తమ నాయకుడిని గుర్తించలేదని భారీ స్థాయిలో ఓటమి తాము ఊహించలేదన్నారు.

# ఇది ప్రజా విజయం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి
### నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు

**నరసన్నపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో నరసన్నపేట శాసనసభ్యులుగా గెలుపొందిన బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఇది ప్రజా విజయమని ప్రజలందరూ ముక్తకంఠంతో రాష్ట్రంలో గత ఐదేళ్లు జరిగిన అరాచక పాలనకు స్వస్తి పలికి చంద్రబాబు పాలనతో అభివృద్ధి సంక్షేమాన్ని పొందడానికి ముక్తకంఠంతో ఇచ్చిన ప్రజా తీర్పుగా పేర్కొన్నారు. చంద్రబాబు పాలన పట్ల ఈ తీర్పుతో అపురూప ప్రజాస్పందన కనిపించిందని, గత ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత అనూహ్య రీతిలో ప్రజలు వ్యక్తం చేశారని, ప్రజా వ్యతిరేకత జగన్ పై ఈ తీర్పుతో ప్రస్పష్టముగా కనిపించిందని రమణమూర్తి అన్నారు. ప్రజలు ఆశలకు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన అందించేందుకు చంద్రబాబు నాయకత్వంలో నరసన్నపేట శాసనసభ్యులుగా తన వంతు సహకారాన్ని అందిస్తామని రమణమూర్తి అన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన నరసన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి.



## పేట ఎమ్మెల్యేగా బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థిగా 29,371 ఓట్లు మెజారిటీతో గెలుపొంది, ఆర్వో చేతులమీదుగా డిక్లరేషన్ పొందిన బగ్గు రమణమూర్తి తో ఎచ్చెర్ల శివాని కాలేజ్ వద్ద పార్టీ నాయకులు,మరియు కౌంటింగ్ ఏజెంట్స్.

## కూటమి అభ్యర్థి బేబినాయనకు
## అభినందనలు తెలుపుతున్న నాయకులు



**బొబ్బిలి, జూన్ 4, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం లో జనసేన టీడీపీ బీజేపీ కూటమి తరపున అభ్యర్థి బేబీ నయనకి పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు మంగళవారం అభినందనలు తెలిపారు. శుభకాంక్షలు తెలిపిన వారిలో కౌన్సిలర్ గెంబలి శ్రీనివాస రావు, బొబ్బిలి జనసేన పార్టీ ఇంచార్జి డా " గిరడ అప్పలస్వామి తదితరులు ఉన్నారు.

# అల్లరి మోకాళ్ళను చెదరగొడుతున్న పోలీసులు

**పాచిపెంట, జూన్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పాచిపెంట ప్రధాని కూ డ లిలో పోలీసులు, ఓట్లు లెక్కింపు నేపథ్యంలో సందర్భంగా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప హారా కాస్తున్నారు. ప్రజల శాంతి భద్రతలకు విఘాతము కలగకుండా పోలీసులు ముందు జాగ్రత్తగా హెచ్చరికలు జారీ చేసి పాచిపెంట ముఖ ద్వారం నుండి బీసీ కాలనీ వరకు అదే విధంగా పలు వీధుల్లో పోలీసులు గస్తీ కాస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అధిక సంఖ్యలో గుమి కూడ కుండా అల్లరి మూకలను చెదర గొడుతూ పెద్ద బజారు సెంటర్లోనూ, వ్యాపారి కూడళ్ల వద్ద పోలీసులు కాపలా కాస్తున్నారు. ఎస్సై పి. నారాయణ రావు ఆధ్వర్యంలో పాచిపెంట తో పాటు మండలంలో పోలీసులు పలు హెచ్చరికలు జారీ చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షిస్తున్నారు.



## సంబరాల్లో టీడీపీ కూటమి శ్రేణుల అభిమానులు



**బాడంగి, జూన్ 4, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి బేబీ నాయన 43.845 ఓట్లు మేజారిటితో ఎం ఎల్ ఏ గా గెలుపొందిన సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాల్లో సంబరాల్లో ఆనందంగా ఉత్సవాలను ఘనంగా జరుపుకు న్నారు మండల టిడిపి కార్యాలయంలో ఉదయం నుంచి కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు అక్కడ టివిలో ప్రసారమైన ఎన్నికల ఫలితాలు చూసి సంబరాలు జరుపుకున్నారు తమ అభిమాన నేత బేబీ నాయన మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు మేజరిటి పెరుగుతూరావడం చూసి ఆనందం వ్యక్తం చేశారు.

# తగరపువలస హైవేపై మామిడికాయలు లోడ్ లారీ బోల్తా



**తగరపువలస, జూన్ 4, మేజర్‌న్యూస్:** భీమిలి జీవీఎంసీ పరిధి, తగరపువలస దరి అవంతి ఇంజనీరింగ్ కళాశాల దగ్గర హైవే పై లారీ బోల్తా పడింది. ప్రత్యేక్ష సాక్షులు కథనం ప్రకారం మంగళవారం విజయనగరం నుంచి విశాఖ వైపు మామిడి కాయల లోడుతో వస్తున్న లారీ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొని లారీ బోల్తా పడింది. కాగా ఈ సంఘటనలో లారీ బాడీ లారీ ముందు భాగం నుంచి విడిపోయి అటువైపు వస్తున్న మినీ ట్రాన్స్ ఫోర్ట్ వెహికిల్ పై పడిపోయింది. దాంతో ఆ వెహికల్ డ్రైవర్ కు, క్లీనర్ కు బలమైన గాయాలయ్యాయి. దాంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. లారీ ఎక్కడ నుంచివస్తున్నది, లారీ లో ఉన్న వారి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# జనసేన ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్, గంటా గెలుపు కోసం పూజలు



**తగరపువలస, జూన్ 4, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ డా.సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు మంగళవారం ఎన్నికల ఫలితాలు సందర్భంగా పిఠాపురంలో పోటీ చేససిన జనసేన పార్టీ అధ్యక్షులుకొనిదెల పవన్ కళ్యాణ్ మరియు భీమిలి నియోజకవర్గంలో పోటీ చేసిన గంటా శ్రీనివాస రావు బారీ మెజారిటీ తో గెలవాలని శ్రీ వరాహ లక్ష్మినరసింహ్ స్వామి వారికి జీవీఎంసీ జనసేన పార్టీ 2వ వార్డ్ అధ్యక్షులు నీలపు శంకరెడ్డి ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ ఎమ్.ఎ. సత్యనారాయణ, జి .చిన్న, సెక్రటరీ ఎన్. నాగేశ్వరావు, జాయింట్ సెక్రటర్స్ నర్సింగరావు, ఎన్. శేషు తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన పంచకర్ల రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన

## : చింతకాయల



**పరవాడ, జూన్ 4, మేజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గ కూటమి తెలుగుదేశం ,బీజేపీ ,జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ఘన విజయం సాధించడంతో పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ జనసేన పార్టీ నాయకురాలు ఉమ్మడి జీల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, వార్డు మెంబరు అర్జిల్లి ప్రకాష్, చింతకాయల అప్పారావు తదితర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థుల విజయం పట్ల మాజీ ఎంఎల్ సి మాధవ్ హర్షం



**అనకాపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఉత్తరాంధ్రలో బిజెపి తరపున పోటీ చేసి విజయం సాధించిన అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్ ,విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు, ఎచ్చెర్ల నియోజకవర్గ శాసన సభ అభర్ధి ఎన్.నాగేశ్వరరావు లకు మాజీ ఎమ్ ఎల్ సి,ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఒక ప్రకటనలో అభినందనకు తెలిపారు. అదేవిధంగా అటు కేంద్రంలో మోదీ నేతృత్వంలో విజయం సాధించిన ఎన్డీయే నాయకులకు, ఇటు ఆంధ్రప్రదేశ్ లో కూటమి గా పోటీ చేసి విజయం సాధించిన ఎన్డీయే కూటమి నాయకులకు కూడా మాధవ్ అభినందనలు తెలిపారు. ముఖ్యంగా కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి అవకాశం కల్పించిన ప్రజలకు కూడా మాధవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి విజయంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు

## కిలపర్తి ఆధ్వర్యంలో పలుచోట్ల సంబరాలు

**దేవరాపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి తిరిగిలేని విజయం సాధించడంతో కూటమి శ్రేణుల్లో జోష్ పెరిగింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కూటమి ఘనవిజయం సాధించడం పట్ల కూటమి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో మాజీ ఎంపీపీ,టిడిపి నాయకులు కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కూటమి ఊహించిన దానికంటే మంచి ఫలితాలు రావడంతో పార్టీ శ్రేణులు తండోపతండాలుగా కిలపర్తి భాస్కరరావు నివాసానికి చేరుకున్నారు. గెలుపొందిన కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి చిత్రపటాలతో తయారుచేసిన భారీ కేకును కట్ చేశారు. ఈ ఆనందోత్సవాల్లో ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి కిలపర్తి భాస్కరరావు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కిలపర్తి ని యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు. భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి భారీ విజయం సాధించడం ఎంతో



ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, గుల్లిపల్లి మురళి, బంధం అప్పలరాజు, సబ్బవరపు మాలిబాబు, చల్లా తాతయ్యలు, కొల్లి ఈశ్వరరావు, గవిరెడ్డి దేవుళ్ళు (సింహ ), బండారు అప్పలనాయుడు,పోటెల అచ్చిబాబు, సబ్బవరపు శివశంకర్, కాటపల్లి సన్యాసిరావు,కంచిమాల అప్పారావు, కాటపల్లి నాగభూషణం, ఉల్లి చింతాలు, ఉల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో కూటమి విజయంపై పద్మనాభం మండలంలో సర్వత్రా హర్షం



**పద్మనాభం, జూన్ 4, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో కూటమి విజయం సాధించటంతో పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేని విధంగా కూటమి అభ్యర్థులు

## - ఎన్నికల నిబంధనలతో గ్రామాలలో కానరాని సంబరాలు
## - నిర్మానుష్యంగా జంక్షనులు, వీధులు

గెలవడంపై టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల నిబంధనలు వల్ల ఇళ్లలకే పరిమితమై గ్రామాలలో విజయోత్సవాలు నిర్వహించుకోలేకపోయినట్లు తెలుగు తమ్ముళ్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామాలలో 144 సెక్షన్ విధించడమే కాకుండా పద్మనాభం పోలీసులు అనుక్షణం గ్రామాలలో పర్యటించడంతో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే జంక్షనులు, వీదులు నిర్మానుష్యంగా మారాయి.అయితే మండల టీడీపీ నాయకులు రమణ,దామోదరరావు, గోపిబాబు,శ్రీరామమూర్తి, రమణ, తదితరులు, పాండ్రంగి గ్రామంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజును మర్యాద పూర్వకంగా కలిసి ఫలితాలపై చర్చించి ఆనందం వ్యక్తం చేశారు.

# చోడవరంలోనూ వైసీపీ గోవిందా.. గోవిందా..

## - టిడిపి అభ్యర్థి కె.ఎస్. ఎన్. ఎస్ .ఎన్ రాజు
## - 41 వేల165 ఓట్లతో రికార్డు విజయం
## - ఆనందోత్సవంలో తెలుగు తమ్ముళ్లు

**చోడవరం, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయ కేతనం తో సునామి సృష్టించగా చోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలోనూ వైసీపీ బోల్తా పడింది. చోడవరంలో ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గోవిందా... గోవిందా... అంటూ పదేపదే టీడీపీని ఎద్దేవా చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రచారం తిరిగి రివర్స్ ఐ టిడిపికి ఎన్నికలలో రికార్డ్ విజయం అందించింది. నియోజకవర్గంలో మంగళవారం అందించిన ఎన్నికల ఫలితాల్లో మొత్తం 1, లక్ష,7 వేల,871 ఓట్లు టిడిపికి పోల్ అవ్వగా, వైసీపీకి 66వేల 706 ఓట్లు పోలయ్యాయి. దీంతో 41 వేల 165 మెజారిటీతో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు రికార్డు స్థాయిలో విజయాన్ని సాధించారు. గత ఎన్నికలలో 27,637 ఓట్లు మెజార్టీ కరణం ధర్మశ్రీ వైసీపీ తరఫున సాధించి చోడవరం లో రికార్డు సాధించగా, దానిని ఈ ఎన్నికలలో కే ఎస్ ఎం ఎస్ రాజు అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించారు. మొదటి రౌండ్ నుండి ఆఖరి వరకు టిడిపి ఆదిక్యం ప్రదర్శించింది. దీంతో తెలుగు తమ్ముళ్లు సంబరా ల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా కేఎస్ఎన్ఎల్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలన, పవన్ కళ్యాణ్ నిబద్ధత, మోదీ సహకారంతో ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలుపుకొని విధం గా మంచి



పరిపాల అందిస్తామని అన్నారు. భారీ విజయానికి సహకరిం చిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడు జయ కేతనం



**నర్సీపట్నం, జూన్ 4, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం కూటమి విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో నర్సీపట్నంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. తన సమీప ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పై సుమారు 25 వేల ఓట్ల మెజారిటీ సాధించి ఘన విజయం సాధించారు. కౌంటింగ్ ప్రారంభం నుండి ప్రతి రౌండ్ లోను ఆదిక్యం సాధించి 19 రౌండ్లు పూర్తయ్యే సమ యానికి మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు తన ప్రత్యర్థి పై 24,676 ఓట్ల మెజారిటీ సాధించారు. ఒకే పార్టీ, ఒకే

## అంబరాన్నంటుతున్న టిడిపి శ్రేణుల సంబరాలు

నియోజకవర్గం నుంచి ఆయన పదోసారి పోటీ చేసి రికార్డు సృష్టించడమే కాకుండా నర్సీపట్నంలో ఎమ్మెల్యేగా ఏడోసారి విజయం సాధించారు. అయ్యన్న విజయంతో నర్సీపట్నం టిడిపి సంబరాలు అంబరాన్నంటాయి. ఆయన స్వగృహం కార్యకర్తల కోలాహలంతో నిండిపోయింది. వార్డు వార్డులలో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ తమ ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు 1983 నుండి నర్సీపట్నం నియోజకవర్గం నుండే ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో ఉంటున్నారు. ఆయన ఎప్పుడూ నియోజకవర్గాన్ని మార్చలేదు.

ఇప్పటికి పదిసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన ఏడుసార్లు విజయం సాధించి రికార్డు నెలకొల్పారు. 1996లో రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆయన పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి ఎంపీగా కూడా పోటీ చేసి విజయం సాధించారు. రాజకీయ ఆరంగ్రేట్రం చేసిన నాటినుండి ఒకే పార్టీలో కొనసాగిన ఘనత అయ్యన్నపాత్రుడు సొంతం. పదవుల కోసం పార్టీలు మారుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కూడా ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని ఆయన ప్రకటించడం పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు తార్కాణం. కాగా నియోజకవర్గంలో ఎక్కువసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాక , ఎక్కువసార్లు మంత్రిగా పనిచేసిన ఘనత అయ్యన్నపాత్రుడు సొంతం.

# జగన్మోహన్ రెడ్డిపై వ్యతిరేకతకు ఇదే నిదర్శనం

**పలాస/మందస, జూన్ 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవరం కూటమికి ఏకపక్షంగా వచ్చిన ఎన్నికల ఫలితాల గురించి పలాస అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి, గౌతు శిరీష మంగళవారం సమీక్షించారు. జగన్ పై ఉన్న కసి, వ్యతిరేకతలు ఫలితాల్లో స్పష్టంగా కనిపించాయని అభిప్రాయపడ్డారు.

పలాసలో వైసిపి మంత్రి గుణపాఠం చెప్పిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియపరిచారు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# జగన్మోహన్ రెడ్డిపై వ్యతిరేకతకు ఇదే నిదర్శనం

## ఏకపక్ష ఫలితాలను సమీక్షించిన గంటా, సీఎం రమేష్



**భీమునిపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** కూటమికి ఏకపక్షంగా వచ్చిన ఎన్నికల ఫలితాల గురించి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు – అనకాపల్లి ఎంపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ లు మంగళవారం సమీక్షించారు. జగన్ పై ఉన్న కసి, వ్యతిరేకతలు ఫలితాల్లో స్పష్టంగా కనిపించాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భీమిలి నియోజకవర్గం నుంచి అనేక మంది నాయకులు, కార్యకర్తలు గంటాను కలిసి అభినందించారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ పి.వి.మాధవ్, కోరాడ రాజబాబు, ఏపీటీఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి తదితరులు గంటా ను కలిసి అభినందించారు.

# పేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా వంగలపూడి అనిత భారీ విజయం

## 43000 ఓట్లతో భారీ మెజార్టీ



**నక్కపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గా వంగలపూడి అనిత భారీ విజయం సాధించి, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశారు. గత సారి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో గెలవలేక నిరాశ పడింది. అయితే ఈ దఫా కూటమి తో జతకట్టి అనిత భారీ విజయాన్ని అందుకున్నారు. ఎన్నడూ లేని విధంగా 43000 పైచిలుకు మెజార్టీతో వైకాపా అభ్యర్థి కంబాల జోగులు పై అనితఘనవిజయం సాధించారు. పేట నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజలు ఊహించని విధంగా మెజార్టీ రావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి.ఎప్పుడూ లేని విధంగా కోటవురట్ల మండలం సైతం ఈ దఫా తెలుగుదేశానికి మెజార్టీ వచ్చింది. నాలుగు మండలాల్లో ఎక్కడ చూసినా బాంబులతో హోరెత్తించారు. స్వీట్లు తినిపించుకున్నారు. అన్నదానాలు చేశారు. దేవాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆనంద భాష్పాలు వెల్లి విరిసాయి. కార్యకర్తలు. యువత కేరింతల్లో మునిగి తేలుతున్నారు. ఈ విజయం అందరి విజయమని తెలుగుదేశం పార్టీ నాయకులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

# ప్రజా తీర్పును శిరసా వహిస్తా

## - కార్యకర్తలు అధైర్య పడవద్దు... నేను ఎల్లప్పుడూ అండగా ఉంటా
## - వైసిపి ఓటమిపై కేకే రాజు స్పందన



**అక్కయ్యపాలెం, జూన్ 4, మేజర్‌న్యూస్:** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వెలువడిన ఫలితాలలో వైసిపి పరాజయం పొందడంతో విశాఖ ఉత్తర నియోజ కవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కేకే రాజు స్పందించారు. ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై ప్రజా తీర్పును శిరసా వహిస్తానని అన్నారు. ఈ ఫలితాలను చూసి ఎవరు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్తకు నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని కార్యకర్తలను ఓదార్చారు. అలాగే జరిగిన ఎన్నికల్లో నా వెంటే ఉంటూ రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# పరవాడలో ఎమ్మెల్యేలుగా పంచకర్ల, బండారు, ఎంపీగా సీఎం రమేష్ గెలుపుతో సంబరాలు



**పరవాడ, జూన్ 4, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపొంది జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సారధ్యంలో మాడుగుల లో బండారు సత్యనారాయణమూర్తి ,పెందుర్తిలో పంచకర్ల రమేష్ బాబు ,అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ గెలుపొంది తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తల కష్ట ఫలితంగా అత్యధిక మెజార్టీ ఇచ్చిన ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ పరవాడ సంతబయలు వద్ద తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టరు, మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన అక్కునాయుడు, పైల బుజ్జి, గండి నమో బాబు, పైల అప్పలనాయుడు అప్పి వార్డు మెంబర్, పైల కృష్ణ, తేలు చలపతిరావు, పైల సీతారాం, గండి మహేష్, వర్రి చంద్రశేఖర్, ఈర్ల సతీష్, చుక్క మురళి, పోతల బుజ్జి, అనిమిరెడ్డి శీను, పైల నరసింగరావు, ఆటో జానీ, పోతల గోపి, బండారు అశోక్, రవి, కొల్లి సత్యనారాయణ, పైల సతీష్, బంగారం షాప్ గణేష్, బొడ్డు రమేష్ పైల సింహాచలం నాయుడు, అల్లంపెల్లి శివ, స్టిక్కరింగ్ రామారావు, ఎండి సత్యనారాయణ, గండి అప్పారావు, రొంగాలి కన్నబాబు, గండి ప్రవీణు, సత్తిబాబు, బత్తి లోకేష్, కోనేటి మూర్తి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# కింతాడలో క్లస్టర్ ఇంచార్జి కన్నూరు ఆధ్వర్యంలో టిడిపి సంబరాలు



**కే .కోటపాడు, జూన్ 4, మేజర్‌న్యూస్:** కింతాడ పంచాయతి లో క్లస్టర్ ఇంచార్జ్ గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నూరు సూర్యానారాయణ (కె ఎస్ ఎన్) ఆధ్వర్యంలో మాడుగుల నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా బండారు సత్యనారాయణ మూర్తి భారీ మెజారిటీతో ముందుంజున ఉండడంతో విజయోత్సవాలు జరిపారు. కింతాడ పంచాయతీ మరియు క్లస్టర్ పరిధి ఉన్న నాయకులు ,కార్యకర్తలు కి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. బండారు సత్యనారాయణమూర్తి విజయం పట్ల కన్నూరు సూరిబాబు టీం సభ్యులు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్నూరు అప్పలనాయుడు (మాస్టారు), జోగా దేవుడు, వాకాడ చిన్న, బండారు గంగు నాయుడు, గొంప దేవుళ్ళు, కన్నూరు నాయుడు, చింతు అన్నంనాయుడు, కుంద్రపు గం గునాయుడు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థుల గెలుపు ఒక చారిత్రాత్మకం

## తెలుగుదేశం పార్టీ మాడుగుల నాయకులు పైల ప్రసాద్ రావు

**కె. కోటపాడు, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రం వ్యాప్తంగా ప్రాంతాలవారీగా కూటమి అభ్యర్థుల గెలుపు ఒక చారిత్రాత్మకం అని, ప్రజలు రాష్ట్ర భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఓటు అనే ఆయుధంతో అప్రజాస్వామ్య పాలన చేసిన వైసీపీకి తగిన బుద్ధి చెప్పారని తెలుగుదేశం పార్టీ మాడుగుల నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. వైసిపి పాలనపట్ల రాష్ట్రంలో ఎంత వ్యతిరేకత ఉందో ప్రజలు ఇచ్చిన తీర్పు అద్దంపడుతోందన్నారు. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని రేయింబవళ్ళు కూటమి అభ్యర్థుల విజయంకోసం విశ్రమించకుండా పనిచేసిన మూడు పార్టీల శ్రేణుల శ్రమ మరువలేనిది అన్నారు. కూటమి అభర్థులయిన అనకాపల్లి బీజేపీ అభ్యర్థి సి.ఎం. రమేష్ ని ఎంపి గా, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ని మాడుగుల ఎమ్మెల్యే గా గెలిపించిన టీడీపీ, జనసేన,బీజేపీ శ్రేణులకు పైలా కృతజ్ఞతలు తెలిపారు. తల్లి లాంటి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరు అభినందనీయులు అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ జనరంజక పాలన సాగించి రాష్టంను అన్నిరంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా పని చేస్తారని, చేయాలని, పైలా అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తో కలిసి సింహాచలం దేవస్థానం, మాడుగుల మోద కొండమ్మ గుళ్లను సందర్శించారు.. అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, పుష్పగుచ్చాలతో బండారు సత్యనారాయణమూర్తిని అభినందించారు. ఈయన వెంట పైల యువసేన టీం సభ్యులు తదితరులు ఉన్నారు.



# పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**పాయకరావుపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పెదిరెడ్డి శ్రీను ఇంటి వద్ద పెద్ద ఎత్తున టిడిపి జనసేన కార్యకర్తలు కేక్ కట్ చేసి టపాసుల పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెదిరెడ్డి శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ఒక్క టీడీపీ ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలు నమ్మి కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాడేరులో వైసీపీ అభ్యర్థి ఎం. విశ్వేశ్వర రాజు ఘన విజయం

## తెదేపా అభ్యర్థి గిడ్డి ఈశ్వరి పై 19865 ఓట్ల మెజారిటీతో గెలుపు



**పాడేరు, జూన్ 4, మేజర్‌న్యూస్:** 2024 మే 13 న ఓటింగ్ జరిగిన విశయం పాఠకులకు తెలిసిందే...? కాగా జూన్ 4 నానిర్వహించిన కౌంటింగ్ లో సమీప ప్రత్యర్థి తెదేపా అభ్యర్థి గిడ్డి.ఈశ్వరి పై వైసీపీ అభ్యర్థి ఎం విశ్వేశ్వర రాజు 19865 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైసీపీకి కంచుకోట అనడంతో ఎటువంటి సందేహమే లేదు. వైసీపీపార్టీ ఆవిర్భావం నుంచి పెట్టిందే పేరుగా ప్రతినిత్యం వహిస్తూ గిరిజనుల మన్ననలు పొంది గెలుపు గుర్రలుగా సాగుతూనే వున్నారు. వరుసగా 3 పర్యాయాలు పాడేరు, అరకు నియోజకవర్గల్లో వైసీపీ అభ్యర్థి లకు గిరిజనులు పట్టం కట్టారు. ఇందులో భాగంగానే ఈ దఫా కూడా విశ్వేశ్వర రాజు కు అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిపెట్టారు. రాష్ట్ర రాజకీయా చరిత్రలో గిరిజన ప్రాంత ప్రజలు జగన్ కు వీర విధేయులుగా వున్నారన దంలో ఎటువంటి సందేహమే లేదు అని చెప్పవచ్చు. కాగా విశ్వేశ్వర రాజు గెలుపును ఆకాంక్షిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతా ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యేగా జగదీశ్వరి గెలుపుపట్ల పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు



**గరుగుబిల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గం శాసనస భ్యులుగా భారీ మెజార్టీతో తోయక జగదీశ్వరి గెలుపు పట్ల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నూతనంగా శాసనసభ్యులుగా ఎన్నికైన తోయక జగదీశ్వరిని

- జగదీశ్వరి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు
- ఎర్రన్నగుడి జంక్షన్‌లో ఎమ్మెల్యే జగదీశ్వరిని కలిసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఎర్రన్నగుడి జంక్షన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈమేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూద నరావు, తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, మర్రాపు పురుషోత్తంనాయుడు, మర దాన తవిటినాయుడు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), కోట భరత్ కుమార్ (సుమన్), ఎడ్ల శ్రీనివాసరావు, మండల జనసేన అధ్యక్షులు అక్కేన శంకరరావు తదితరులు శాసనసభ్యులు జగదీశ్వరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవివిజ్ఞాన శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

- శాఖగ్రంధాలయ నిర్వహకులు మధుసూదనరావు
- విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహణ



**గరుగుబిల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖాగ్రంధాల యంలో నిర్వ హిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమం కొనసాగుతోంది. ఈకార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు పలు కార్యక్రమా లను నిర్వహించారు. ఈమేర కు భాగముగా చదవడం మాకుఇష్టం కార్యక్రమంలో కథలు చెప్పడం, పద్యములు, క్విజ్ పోటీలను నిర్వహించా రు. అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను విద్యార్థులకు చదివి వినిపిం చారు. క్రీడాపోటీల్లో భాగంగా చదరంగం, క్యారంబోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంధాలయం నిర్వా హకులు నల్ల మధుసూద నరావు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈసందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమ ములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యేగా బండారు సత్యనారాయణమూర్తి భారీ విజయం

**కే .కోటపాడు, జూన్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గా బండారు సత్యనారాయణమూర్తి భారీ విజయం సాధించి, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశారు. గత 16 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గంలో గెలవలేక నిరాశ పడింది. అయితే ఈ దఫా బండారు సత్యనారాయణమూర్తి కూటమి తో జతకట్టి భారీ విజయాన్ని అందుకున్నారు. ఎన్నడూ లేని విధంగా 28,000 పైచిలుకు మెజార్టీతో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు కుమార్తె ఈర్లే అనురాధ పై ఘనవిజయం సాధించారు. మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజలు ఊహించని విధంగా మెజార్టీ రావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. నాలుగు మండలాల్లో ఎక్కడ చూసినా బాంబులతో హోరెత్తించారు. స్వీట్లు తినిపించుకున్నారు. అన్నదానాలు చేశారు. దేవాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆనంద భాష్పాలు వెల్లి విరిసాయి. కార్యకర్తలు. యువత కేరింతల్లో మునిగి తేలుతున్నారు. ఈ విజయం అందరి విజయమని తెలుగుదేశం పార్టీ నాయకులు సంతోషాన్ని వెలిబుచ్చారు.



# నెల్లిమర్ల ఇలాకాలో లోకం మాధవి ఘనవిజయం

- బద్దుకొండపై కూటమి అభ్యర్థిని లోకం మాధవికి 39,720 ఓట్ల ఆధిక్యత
- గ్రామాల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి సంబరాలు



**పూసపాటిరేగ, జూన్ 4, మేజర్‌న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గంలో జనసేన కూటమి అభ్యర్థిని లోకం మాధవి కనివిని ఎరగని చారిత్రక ఘనవిజయాన్ని సాధించారు. నెల్లిమర్ల మొదటి ఎమ్మెల్యేగా లోకం మాధవి విద్యార్థిగా నిలవడమే కాకుండా నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో 39,220 ఆధిక్యత సాధించి చారిత్రక రికార్డ్ సాధించారు. ఫలితాలు వెలువడిన తొలి రౌండ్ లోనే రెండు వేల పైచిలుక ఆదిత్యత సాధించుగా చివర రౌండు పూర్తయ్యేసరికి 39వేలపై చిలుక అత్యధిక మెజారిటీ సాధించడంతో నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలోనూ జనసేన తెదేపా శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. బాణాసంచాలను కాల్చి మిఠాయిలు కూడా పంచి పెడుతున్నారు. ఫలితాల కోసం ఇప్పటికే కూటమికి చెందిన నాయకులు ఎల్ఈడి స్క్రీన ద్వారా ఫలితాలు తిలకించిన కూటమి శ్రేణులు ఫలితాలు జనసేన కూటమిని వరించడంతో తెదేపా జనసేన నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఆనందోత్సాహాల మధ్య సంబరాలను చేసుకున్నారు.

# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఊహించని రీతిలోఘన విజయం



**పాడేరు, జూన్ 4, మేజర్ న్యూస్:** అంచనాలకు రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిందనీ తేదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్ట గుల్లి సుబ్బ రావు అన్నారు అయన మీడియాతోమాట్లాడుతూ.. జనసేన 21 స్థానాలకు గాను 21 స్థానాలు పూర్తిగా క్లీన్ స్వీప్ చేయడం జరిగిందనీ, సైకో పోవాలి సైకిల్ రావాలి అన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మాట తప్పకుండా ఓటు రూపంలోనిజం జరిగిందనీ అన్నారు. తెలుగుదేశం పార్టీ వియయోత్సవంలో భాగంగా పాడేరు మేజర్ పంచాయతీలో నిర్వహించడజరిగిందని అన్నారు, ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు వర్తన పిన్నయ్య దొర, బీసీ విభాగం కొణతాల ప్రశాంత్, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొని ఆనందాన్ని పాలు పంచుకున్నారు.

# అరకులోయ నియోజకవర్గంలో వైసిపి గెలుపు



**అరకులోయ, జూన్ 4, మేజర్‌న్యూస్:** అరకు లోయ ఎస్టీ రిజర్వుడు అ సెంబ్లీ నియోజ కవర్గం వ్యాప్తంగా సుమారు 22 రోజుల పాటు నెలకొన్న సస్పెన్షన్ కు మంగళ వారం తెరపడిం ది. ప్రజ లు ఉత్కంఠం గా ఎదురు చూసిన సమయం రావ డం ఓట్ల లెక్కింపు పూర్తి కావడంతో గత నెల 13వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఏ పార్టీ అధిప త్యంలో ఉందన్న విష యం తెలిపోయింది. ఈ నియోజకవర్గం నుంచి ముందెన్నడూ లేని విధం గా 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ చేశారు. ఊహించిన విధంగానే ఓటు బ్యాంకు ఉన్న ఈ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేగం.మత్స్య లింగం ఘన విజయం సాధించారు. ప్రస్తుత శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణపై నియోజకవర్గ ప్రజలు వ్యతిరేకంగా ఉండడం పట్ల హుకుంపేట జెడ్పిటిసి రేగం. మత్స్యలింగంకు వైసీపీ అధిష్టానం పార్టీ టికెట్ ఇచ్చి ప్రోత్సహించింది. అప్పటినుండి అభ్యర్థి విస్తృతంగా ప్రచారం చేపట్టి ఓటర్లను ఆకట్టుకోగలిగారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులకు దీటుగా నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. వైసిపి కాంగ్రెస్ పార్టీ లోనే ద్వితీయ శ్రేణి నాయకులు సహకరించక పోయినప్పటికీ తనదైన శైలిలో నియోజకవర్గమంతటా తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రేగం.మత్స్యలింగంకు 64,848 ఓట్లు రాగా, కూటమి అభ్యర్థి పాంగి. రాజారావుకు 32,878 ఓట్లు వచ్చాయి. ప్రత్యర్థి రాజారావు పై 31,970 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి రేగం మత్స్యలింగం గెలుపొందారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి పాంగి.రాజారావు గెలుపు కోసం సీనియర్ రాజకీయ నాయకులు ఎంతో కృషి చేసినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిల నాయకులు సభలు, సమావేశాలు నిర్వహించి కూటమి అభ్యర్థును గెలిపించాలని కోరుతూ విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించినప్పటికీ ఓటర్లు కూటమి అభ్యర్థిపై మొగ్గు చూపలేదు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులైన నియోజకవర్గ ఓటర్లు అత్యధిక మెజార్టీతో వైసిపి అభ్యర్థిను గెలిపించారు. వైసీపీ అభ్యర్థి ఈ ఎన్నికల్లో పరాజయం చవి చూడడం ఖాయమని నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు భావించినప్పటికీ వారి ఊహలను పటాపంచాలు చేస్తూ భారీ మెజార్టీతో వైసిపి అభ్యర్థి విజయం సాధించారు. నియోజకవర్గం పరిధిలో 3,4 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి గత నెల 13వ తేదీన ఎన్నికలు నిర్వహించగా 71.12% ఓట్లు పోలయ్యాయి.

జిల్లా కేంద్రం పాడేరులో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో 14 టేబుళ్లను ఏర్పాటు చేసి కౌంటింగ్ చేపట్టి అత్యధిక శాతం ఓట్లు సంపాదించుకున్న వైసీపీ అభ్యర్థి విజయం సాధించినట్టు ఎన్నికల అధికారులు అధికారికంగా మంగళవారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు కట్టుబడి ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైసీపీ అభ్యర్థి గెలుపు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

# డీసీఎంఎస్ ఛైర్ పర్సన్ పదవికి రాజీనామా చేసిన అవనాపు భావన



**విజయనగరం టౌన్, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ ఛైర్స్ పర్సన్ పదవికి, వైసీపీ ప్రాథమికసభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు డాక్టర్ అవనాపు భావన ప్రకటించారు. అదేవిధంగా వైసీపీ యూత్ వింగ్ ఇంఛార్జ్ విక్రమ్ పార్టీ పదవితో పాటు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

# 34435 ఓట్ల మెజారిటీతో అచ్చం నాయుడు గెలుపు



**టెక్కలి, మే 4, మేజర్‌న్యూస్:** సార్వత్రులు ఎన్నికల్లో భాగంగా మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో టెక్కలి నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా కింజరాపు అచ్చం నాయుడు విజయం చెందారు. ఈ పోరులో ప్రత్యర్థిగా ఉన్న వైసీపీ పార్టీ అభ్యర్థి దువ్వాడ శ్రీను పై 34435 ఓట్ల మెజారిటీతో విజయ దుందుభి మోగించి మరోసారి టెక్కలి నియోజకవర్గం టిడిపి కంచుకోట అని నిరూపించారు. అనంతరం కార్యకర్తలు నాయకులు తో స్వగ్రామమైన నిమ్మడ నుండి టెక్కలి వరకు ర్యాలీగా వెళ్లి ప్రజలకు అభివాదం చేశారు.

# అరకులోయ ఎమ్మెల్యే అభ్యర్థికి డిక్లరేషన్ పత్రం



**అరకులోయ, జూన్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడుగా ఘనవిజయం సాధించిన రేగం.మత్స్యలింగంకు ఈ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వైసిపి అభ్యర్థికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత సమక్షంలో రిటర్నింగ్ అధికారి ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన రేగం. మత్స్యలింగం నియామక పత్రం అందుకొని రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ 675 తో కలిపి వైసీపీ అభ్యర్థి రేగం. మత్స్యలింగంకు65,658 ఓట్లు వచ్చాయన్నారు. కూటమి అభ్యర్థి పాంగి. రాజారావుకు పోస్టల్ బ్యాలెట్ 848 తో కలిపి 33,781 ఓట్లు లభించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# అరకులోయ నియోజకవర్గం అభ్యర్థుల బలబలాలు



**అరకులోయ, జూన్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఓట్లకు సంబంధించిన పూర్తి సమాచారం ఈ కింది విధంగా ఉన్నాయి. అధికారిక ఎలక్షన్ కమిషన్ వారి గణాంకాల ప్రకారం ఆధిక్యంలో ఎవరున్నారు, ఏ పార్టీ వారు ఉన్నారు, ఎన్ని ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు, ఏ రౌండ్ ఎవరూ ఆదిత్యంలో ఉన్నారు, రౌండ్ రౌండ్ లో ఎవరికి ఎన్ని ఓట్లు పోలయ్యాయి, ఎవరికి ఎంత శాతం ఓట్లు వచ్చాయన్న వివరాలు ఇలా ఉన్నాయి. ఇప్పటివరకు అందిన సమాచారాన్ని బట్టి వివరాలు అందచేయడం జరుగుతోంది. శెట్టి గంగాధర స్వామికి మొదటి రౌండ్లో 478, రెండో రౌండ్లో 327, మూడో రౌండ్లో 315, నాలుగో రౌండులో 336, ఐదు రౌండ్లో 239, 6 రౌండ్లో 359,11 రౌండ్లో 757,12 రౌండ్లో 551,13 రౌండ్ లో 923,14 రౌండ్ లో 989,16 రౌండ్ లో 977,17 రౌండ్ లో 808,18 రౌండ్ లో 733, 19 రౌండ్ లో 571, 20 రౌండ్లో 610, 21 రౌండ్లో 497, 22 రౌండ్లో 302 వంతున ఓట్లు లభించాయి. రాజారావు పాంగికి 1449, 17 29, 13 36, 915, 877, 1970, 2401, 1279, 1457, 1647, 1410, 1393, 1116, 1248, 2356, 940, 1072 చొప్పున ఓట్లు రాగా, రేగం.మత్స్యలింగంకు 4000, 3436, 3168, 2298, 3296, 2880, 3030, 2674, 2958, 2879, 2362, 2611, 2118, 2048, 3520, 3604, 1930 ఓట్లు పోలయ్యాయి. లక్కీ రాజారావుకు 352, 938, 748, 1779, 1337, 1036, 601, 518, 278, 214, 352, 392, 582, 130, 145, 640, 341 వంతున ఓట్లు రాగా, కిల్లో అనిల్ కుమార్ కు 43, 29, 46, 74, 42, 46, 26, 36, 50, 63, 47, 28, 51, 26, 47, 853, 48, 32 వంతున ఓట్లు పోలయ్యాయి. పాడేరు జిల్లా కేంద్రంలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహిస్తుండడం వల్ల సమాచారం అందడంలో ఆలస్యం జరుగుతున్న కారణంగా ఇప్పటివరకు ఈ సమాచారం మాత్రమే అందజేయగలుగుతున్నాము. ఈ అభ్యర్థులతో పాటు రాజబాబు, బురిడీ ఉపేంద్ర, డాక్టర్ రామకృష్ణ, అబ్రహం శివేరి ఏలియా చెండా, కమ్మిడి నిర్మల, గెమ్మెలి.కృష్ణారావు, నరాజి మధుబాబు, మొసియ సుజాత, రఘునాథ్ సమర్ధి. వంతాల రామన్న, సమర్ధి భవాని అభ్యర్థులకు స్వల్ప ఓట్లు లభించాయి. ఎన్నికల బరిలో నిలిచిన 17 మంది అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించినప్పటికీ పోలైన ఓటర్ల సంఖ్యను బట్టి అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోలేకపోయారని తెలుస్తోంది.

# కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయనకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఆర్వో సాయి శ్రీ



**బొబ్బిలి, జూన్ 4, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గా గెలుపొందిన ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కు ఆర్వో సాయి శ్రీ ధృవీకరణ పత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు పై సుమారు 40 వేలు ఓట్లు ఆధిక్యం తో బేబీ నాయన మొదటి సారి ఎమ్మెల్యే గా గెలుపొందారు.